ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
ప్రకటనలకు (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

WEDNUSDAY 17TH DECMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 257 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 17 డిసెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 257 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## అండర్ 19 ఆసియా కప్ టోర్నీలో యువ భారత్ జోరు

హ్యాట్రిక్ విక్టరీని ఖాతాలో వేసుకున్న భారత్..

అండర్ 19 ఆసియా కప్ 2025 టోర్నీలో యువ భారత్ జోరు కొనసాగుతోంది. దుబాయ్ వేదికగా మంగళవారం జరిగిన తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ఆయుష్ మాత్రే సారథ్యంలోని భారత జట్టు 315 పరుగుల భారీ తేడాతో మలేషియాను చిత్తు చేసింది. ఈ గెలుపుతో హ్యాట్రిక్ విక్టరీని ఖాతాలో వేసుకున్న భారత్.. గ్రూప్-ఏలో అగ్రస్థానంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 408 పరుగుల భారీ స్కోరు చేసింది. అభిజ్ఞాన్ కుందు(125 బంతుల్లో 17 ఫోర్లు, 9 సిక్స్‌లతో 209 నాటౌట్) అజేయ డబుల్ సెంచరీతో చెలరేగగా.. వైభవ్ సూర్యవంశీ(26 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 50) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు.

# హైదరాబాద్‌కు ఐఐఎంను ఇవ్వండి

- అవసరమైన 200 ఎకరాల భూమి ఇస్తాం
- ట్రాన్సిట్ క్యాంపస్‌లో వెంటనే తరగతులు ప్రారంభం
- ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు మంజూరు
- జిల్లాలకు అనుగుణంగా 9 కేంద్రీయ విద్యాలయాలు
- 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయండి
- కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు సిఎం రేవంత్ వినతి



న్యూఢిల్లీ,డిసెంబర్ 16 (అక్షరం న్యూస్)

హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఐఐఎంను మంజూరు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఏరో స్పేస్, డిఫెన్స్, లాజిస్టిక్స్, అడ్వాన్స్డ్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో ముందున్న హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పార్లమెంట్‌లోని ఆయన ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. దేశంలో 19 రాష్ట్రాల్లో 1 కేంద్ర పాలిత ప్రాంతంలో కలిపి 21 ఐఐఎంలు ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలోనూ ఐఐఎం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన 200 ఎకరాల భూమిని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రాంగణంలో గుర్తించామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. ఐఐఎం తరగతులు వెంటనే ప్రారంభించేందుకు ట్రాన్సిట్ క్యాంపస్ సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి సీఎం వెల్లడించారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు వెంటనే మంజూరు చేయడంతో పాటు అవసరమైన వసతులు కల్పనకు తాము సిద్ధంగా ఉన్నట్లు సీఎం తెలిపారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు వీలుగా హైదరాబాద్‌కు ఎయిర్, రైల్, రోడ్ కనెక్టివిటీ ఉందని, అనుకూల వాతావరణం, భిన్న రంగాల ప్రముఖులను అందజేసిన చరిత్ర హైదరాబాద్‌కు ఉందని కేంద్ర మంత్రికి సీఎం

➢ మిగతా 2వ పేజిలో..



## మోదీ జోర్డాన్ పర్యటన ఫలప్రదం

- కీలకరంగాల్లో ఇరుదేశాల భాగస్వామ్యం సుదృఢం: ప్రధాని
- జోర్డాన్‌లో ముగిసిన పర్యటన.. ఇథియోపియాకు మోదీ
- మోదీని వెంటబెట్టుకొని కారు నడిపిన దేశాధినేతలు

అమాన్, అడిస్ అబాబా, డిసెంబరు 16 (అక్షరం న్యూస్)

జోర్డాన్ రాజు అబ్దుల్లా-2తో తాను జరిపిన చర్చలు పునరుత్పాదక ఇంధనం, నీటి నిర్వహణ, సాంస్కృతిక మార్పిడి సహా పలు కీలక రంగాల్లో భారత్-జోర్డాన్ భాగస్వామ్యాన్ని సుదృఢం చేశాయని ప్ర?ధాని మోదీ పేర్కొన్నారు. జోర్డాన్‌లో తన రెండు రోజుల పర్యటన విజయవంతంగా ముగిసిందని మంగళవారం

➢ మిగతా 2వ పేజిలో..

## హైదరాబాద్‌కు రాష్ట్రపతి..

**పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు**



హైదరాబాద్, డిసెంబర్ 16: శీతాకాలం విడిది కోసం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం హైదరాబాద్ రానున్నారు. రేపు మధ్యాహ్నం 2.25 గంటలకు హైదరాబాద్‌లోని హకీంపేట ఎయిర్ పోర్టుకు ప్రత్యేక విమానంలో ఆమె చేరుకోనున్నారు. డిసెంబర్ 17 నుంచి 22వ తేదీ వరకు అంటే.. మొత్తం ఐదు రోజుల పాటు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ద్రౌపది ముర్ము బస చేయనున్నారు. డిసెంబర్ 19వ తేదీన రామోజీ ఫిలిం సిటీకి వెళ్లనున్నారు. ఆ రోజు ఉదయం 11.00 గంటలకు ఈ ఫిలిం సిటీ వేదికగా జరగనున్న ఆల్ ఇండియా పబ్లిక్ సర్వీస్ కమిషనర్ల జాతీయ సదస్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించనున్నారు.డిసెంబర్ 20వ తేదీన గచ్చిబౌలిలోని శాంతి సరోవర్‌లో జరిగే సదస్సుకు ముర్ము హాజరవుతారు. హైదరాబాద్‌లో రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై ఇప్పటికే ప్రభుత్వం సమీక్ష నిర్వహించింది. సైబరాబాద్ పరిధిలో డ్రోన్ల ఎగురవేతపై పోలీసులు ఆంక్షలు విధించారు. అలాగే అల్వాల్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ల పరిధిలో 17నుంచి 22 వరకు డ్రోన్లు, పారా గ్లైడర్లు, రిమోట్ కంట్రోల్డ్ మైక్రో లైట్ ఎయిర్‌క్రాఫ్టుల ఎగురవేతపై నిషేధం విధించారు. భద్రతా చర్యల్లో భాగంగా బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 కింద పోలీస్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

## నేడు మూడో విడత పంచాయతీ సమరం

- పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి
- ఉదయం 7 నుంచి 1 గంటవరకు పోలింగ్
- మధ్యాహ్నం కౌటింగ్..వెంటనే ఫలితాల ప్రకటన
- నేటితో పూర్తి కానున్న పంచాయితీ ఎన్నికల వ్యవహారం

హైదరాబాద్,డిసెంబర్ 16(అక్షరం న్యూస్)

తెలంగాణలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. బుధవారం 182 మండలాల్లోని 3,752 గ్రామ పంచాయతీల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. మూడో విడతలో మొత్తం 4,159 సర్పంచి స్థానాలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఇందులో 394 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 3,752 సర్పంచి స్థానాలకు 12,652 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మొత్తం 36,425 వార్డులకుగాను 7,908 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. 28,410 వార్డులకు 75,725

➢ మిగతా 2వ పేజిలో..

## పోలీసులకు చిక్కిన 17మంది మావోలు



**పట్టుబడ్డ వారిలో కీలక నేత చొక్కారావు?**

ఆదిలాబాద్,డిసెంబర్16 (అక్షరం న్యూస్)

మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే అనేక మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మృతిచెందగా.. భారీ సంఖ్యలో మావోలు లొంగిపోయారు. ఇప్పుడు తాజాగా మావోయిస్టు కీలక నేత పోలీసులకు చిక్కినట్లు తెలుస్తోంది. మావోయిస్టు అధినేత చొక్కరావును పోలీసులు అదుపులోకి

➢ మిగతా 2వ పేజిలో..

## ఇంటర్ పరీక్షలో స్వల్ప మార్పు

- మార్చి 3 నాటి పరీక్ష 4కు వాయిదా

హైదరాబాద్,డిసెంబర్ 16 (అక్షరం న్యూస్)

తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పు చోటు చేసుకుంది. మార్చి 3న జరగాల్సిన ఇంటర్ సెకండియర్ మ్యాథ్స్ 2ఏ, బోటనీ, పొలిటికల్ సైన్స్ పరీక్షలను మరుసటి రోజు అంటే మార్చి 4న నిర్వహించనున్నట్లు తెలిపింది. మార్చి 3న హోలీ పండగ ఉండటంతో పరీక్షల తేదీలో మార్పు చేసినట్లు వెల్లడించింది. మిగతా పరీక్షలు యథాతథంగా నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఇప్పటికే పరీక్షల షెడ్యూల్ విడుదలయ్యింది.

## జనవరి 3 నుంచి టెట్ పరీక్షలు

హైదరాబాద్,డిసెంబర్ 16 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ జనవరి -2026 పరీక్షల షెడ్యూల్‌ను సంబంధిత అధికారులు విడుదల చేశారు. ఈ పరీక్షలు జనవరి 3 నుంచి జనవరి 20 వరకు ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. మొత్తం 9 రోజుల్లో 15 సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. అభ్యర్థుల సంఖ్య అధికంగా ఉండట ంతో ప్రతి రోజూ రెండు సెషన్ల చొప్పున పరీక్షలు నిర్వహించను న్నారు. సెషన్-ఎ పరీక్ష ఉదయం 9.00 గంటల నుంచి 11.30 గంటల వరకు కొనసాగుతుంది. సెషన్-ఎఎ పరీక్ష మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు నిర్వహించనున్నారు. ఆన్‌లైన్ విధానంలో జరిగే ఈ పరీక్షలకు అభ్యర్థులు ముందుగానే హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకుని, పరీక్ష కేంద్రాలకు సమయానికి చేరుకోవాలని అధికారులు సూచించారు.

## మహాత్ముడి ఆదర్శాలకు అవమానం

- ఉపాధి హామీ చట్టం పేరు మార్చడంపై రాహుల్ గాంధీ ఆగ్రహం
- విపక్షాల నిరసనల మధ్య 'వీబీ-జీరామ్‌జీ' బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్‌సింగ్
- నేడు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ నిరసన



న్యూఢిల్లీ, డిసెంబరు 16: పూజ్య బాపూజీ ఆదర్శాలను అవమానించడమే లక్ష్యంగా.. మోదీ సర్కారు ఉపాధి హామీ చట్టానికున్న ఆయన పేరును మారుస్తూ వీబీ-జీరామ్‌జీ బిల్లును తీసుకొచ్చిందని లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. తీవ్రమైన నిరుద్యోగం ద్వారా ఇప్పటికే దేశ యువత భవితను నాశనం చేసిన మోదీ సర్కారు.. ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద ప్రజలకు ఉపాధిహామీ చట్టం ద్వారా లభిస్తున్న భద్రమైన జీవనోపాధిని సైతం తొలగించేందుకు ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును 'వికసిత్ భారత్- గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్-గ్రామీణ్' (వీబీ-జీరామ్‌జీ)'గా మార్చి, పనిదినాలను 100 నుంచి 125 రోజులకు పెంచుతూ రూపొందించిన బిల్లును.. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మంగళవారం విపక్షాల నిరసనల మధ్య లోక్‌సభలో ప్రవేశపెట్టారు. గాంధీజీ పేరు తొలగింపుపై విపక్షనేతలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో.. తమ ప్రభుత్వానికి మహాత్మాగాంధీపై

➢ మిగతా 2వ పేజిలో..

## కొత్త సర్పంచ్‌లు గ్రామాభివృద్ధిపై దృష్టి సారించాలి

- పారిశుధ్యం, విద్య, వైద్య సేవలపై దృష్టి సారించాలి
- రాజకీయాలకు అతీతంగా ముందుకు నడవాలి
- సర్పంచ్‌లకు సన్మాన సభలో డిప్యూటి సిఎం భట్టి

ఖమ్మం,డిసెంబర్ 16 కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, విద్య, వైద్య సేవల మెరుగుదలపై సర్పంచులు ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా పనిచేస్తూ

➢ మిగతా 2వ పేజిలో..



## యమున ఎక్స్‌ప్రెస్ వే మీద బస్సులు, కార్లు ఢీ

- దట్టంగా అలుముకున్న పొగమంచు వల్లే..
- యూపీలో వేర్వేరు రోడ్డు ప్రమాద ఘటనల్లో మరో 12 మంది మృత్యువాత
- శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానాలకు తీవ్ర అంతరాయం.. పలు సర్వీసులు రద్దు

మథుర, డిసెంబరు 16: ఉత్తరాదిన పొగమంచు.. నిండు ప్రాణాలను హరిస్తోంది. హరియాణాలో సోమవారం ఓ రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మరణించిన విషయం తెలిసిందే. సోమవారం రాత్రి, మంగళవారం వేకువజామున యూపీలో పలు ప్రాంతాల్లో ఇదే తరహా ఘటనలు జరిగాయి. వీటిలో మొత్తంగా 25 మంది ప్రాణాలు కోల్పోయారు. 59 మంది గాయాల

➢ మిగతా 2వ పేజిలో..

# హైదరాబాద్‌కు ఐఐఎంను ఇవ్వండి

➢ మొదటి పేజీ తరువాయి

తెలియజేశారు. హైదరాబాద్ లో ఐఐఎం ఏర్పాటు చేస్తే అది తెలంగాణ రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లల అవకాశాలను మెరుగుపర్చుతుందని సీఎం అన్నారు. తెలంగాణలో పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా నూతనంగా 9 కేంద్రీయ విద్యాలయాలు, 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పెరుగుతున్న పట్టణీకరణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు అవసరం ఉందని సీఎం అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, జోగులాంబ గద్వాల, నారాయణపేట, నాగర్‌కర్నూల్, సూర్యాపేట, వికారాబాద్, నిర్మల్ జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయాలు, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, మహబూబాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మెదక్, ములుగు, నారాయణపేట, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, యాదాద్రి భువనగిరి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయాలు వెంటనే ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు అవసరమైన స్థలం, ఇతర వసతులు కల్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మందాడి అనిల్ కుమార్, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర

ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. మంగళవారం కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్‌తో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ను నిర్మలా సీతారామన్‌కు సీఎం అందజేశారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లకు పెట్టే ఖర్చును ఎఫ్ఆర్‌బీఎం పరిధి నుంచి తొలగించాలని రేవంత్ కోరారు. యంగ్ ఇండియా స్కూళ్ల ప్రాజెక్టు డీపీఆర్‌ను పంపాలని ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రి సూచించారు. దాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# మహాత్ముడి ఆదర్శాలకు అవమానం

➢ మొదటి పేజీ తరువాయి

విశ్వాసం ఉందని, బాపూజీ సిద్ధాంతాలను పాటిస్తోం దని ఆయన స్పష్టం చేశారు. గ్రామీణాభివృద్ధికి సంబ ంధించి గత ప్రభుత్వాల కన్నా మోదీ సర్కారే ఎక్కువ కృషి చేసిందని పేర్కొన్నారు. కానీ, మోదీ మొదట్నుంచీ ఉపాధి హామీ పథకం(మన్రేగా)పై అసహనంతో ఉన్నారని.. గడిచిన పదేళ్లుగా దాన్ని బలహీనపరచడా నికి ప్రయత్నిస్తున్నారని రాహుల్ ఎక్స్ వేదికగా ఆరోపించారు. "ఈరోజు మన్రేగాను పూర్తిగా తుడిచిపెట్టడానికి ఆయన కంకణం కట్టుకున్నారు" అని ఆగ్రహం వెలిబుచ్చారు. ఈ ప్రజా వ్యతిరేక బిల్లును కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నుంచి పార్లమెంటు దాకా వ్యతిరేకిస్తోందని రాహుల్ స్పష్టం చేశారు. లోక్‌సభలో మంగళవారం ఈ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు.. విపక్ష సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. దాన్ని పార్లమెంటరీ ప్యానెల్ పరిశీలన నిమిత్తం పంపాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టం పేరు నుంచి మహాత్ముడి పేరు తొలగించడంపై కాంగ్రెస్ ఎంపీలు రాహుల్ గాంధీ, ప్రియాంక, డీఎంకే ఎంపీ టీఆర్ బాలు తదితర విపక్ష ఎంపీలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పలువురు విపక్ష ఎంపీలు మహాత్మాగాంధీ ఫొటోలు పట్టుకుని వెల్‌లోకి దూసుకెళ్లి నిరసన తెలిపారు. 'వీబీ-జీరామ్‌జీ' బిల్లు పేదల ఉపాధి హక్కులను బలహీనపరిచేలా ఉందని, ఇది రాజ్యాంగానికి వ్యతిరేకమని ప్రియాంక ధ్వజమెత్తారు. ప్రస్తుత చట్టం ప్రకారం ఉపాధి హామీ పనులకు సంబంధించి 90 శాతం నిధులను కేంద్రమే ఇస్తుందని.. కొత్త బిల్లులో దాన్ని 60 శాతానికి కుదించారని, రాష్ట్రాల ఆర్థికస్థితిపై ఇది తీవ్ర ప్రభావం చూపుతుందని ఆమె ఆందోళన వెలిబుచ్చారు. మహాత్మాగాంధీ తమ కుటుంబానికి చెందినవారు కాదని.. దేశంలోని ప్రతి కుటుంబానికీ చెందినవారని ఆమె గుర్తుచేశారు. "మోదీ సర్కారుకున్న ఈ పథకాల పేర్లు మార్చడమనే అబ్సెషన్ ఏమిటో నాకు అర్థం కావట్లేదు" అని వ్యాఖ్యానించారు. గతంలో ఈ పథకం కింద ఊళ్లో ఏ పనులు చేపట్టాలో గ్రామపంచాయతీ నిర్ణయించేదని.. కానీ ఈ బిల్లు ఆ హక్కుతో పాటు, నిధులను ఎలా కేటాయించాలనే హక్కును కూడా కేంద్రానికి దఖలుపరుస్తోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం పేరు మార్పును తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్.. 1971లో వచ్చిన 'హరే కృష్ణ హరే రామ్' సినిమాలోని "రామ్ కా నామ్ బదనామ్ నా కరో" పాటను గుర్తుచేశారు. ఉపాధిహామీ పథకం పేరు మారుస్తూ తెచ్చిన ఈ బిల్లు కేవలం పాలనాపరమైన మార్పు మాత్రమే కాదని.. ఈ పథకం ఆత్మపైన, తాత్వికపునాది మీద జరిగిన దాడి అని విమర్శించారు. కాగా.. 'వీబీ-జీరామ్‌జీ' బిల్లుకు వ్యతిరేకంగా బుధవారం దేశవ్యాప్త నిరసనలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. ఈమేరకు ఆ పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్.. అన్ని రాష్ట్రల కాంగ్రెస్ అధ్యక్షులకూ లేఖలు రాశారు.

## కొత్త సర్పంచ్‌లు గ్రామాభివృద్ధిపై దృష్టి సారించాలి

➢ మొదటి పేజీ తరువాయి



గ్రామాల అభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత సర్పంచులపై ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మధిర నియోజకవర్గంలో ఇటీవల ఎన్నికైన సర్పంచులను భట్టి విక్రమార్క ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి ప్రపంచంతో పోటీపడే స్థాయిలో నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌లో 2047 విజన్ డాక్యుమెంట్‌ను ప్రదర్శించినట్లు చెప్పారు. 2047 కల్లా రాష్ట్రంలో ఒక లక్ష 30 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు.తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో 5 లక్షల 70 వేల కోట్ల రూపాయల పెట్టుబడి ఒప్పందాలు కుదిరినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. మధిర నియోజకవర్గంలో మొత్తం 131 గ్రామపంచాయతీలకు గాను 90 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ మద్దతు ఉన్న అభ్యర్థులు గెలవడం చరిత్రలో ఒక మైలురాయిగా అభివర్ణించారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో 93 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మహిళలకు 20 వేల కోట్ల రూపాయలతో వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, రైతులకు 9 వేల కోట్ల రూపాయలతో రైతు భరోసా అందజేస్తున్నామని చెప్పారు. 2047 నాటికి తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు.

## ఎంజి నరేగా పేరు మార్చడం దారుణం

- **కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి**

న్యూఢిల్లీ,డిసెంబర్ 16 మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం చారిత్రాత్మకమని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అభివర్ణించారు. ఇలాంటి పథకానికి పేరు మార్చి వికసిత భారత్ - జీ రామ్ జీగా ప్రస్తుతం నామకరణం చేశారని మంగళవారం న్యూఢిల్లీలో ఆయన విమర్శించారు. మహాత్మా గాంధీ పేరు తొలగించడం ఆర్ఎస్ఎస్ - బీజేపీ ఆలోచనకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ పథకాన్ని బలపర్చకుండా నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎంపీ నిప్పులు చెరిగారు. కేంద్ర - రాష్ట్ర నిధుల వాటా 40:60గా మార్చడంతో రాష్ట్రాలపై భారం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాల్లో నిధులు లేకపోతే పథకం అమలు కష్టమయ్యే పరిస్థితి ఉందన్నారు. 125 రోజులు అంటూనే ఉపాధి హామీని అస్పష్టంగా మార్చారంటూ కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకానికి దేవుడి పేరు పెట్టి ప్రజలను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారంటూ కేంద్రం తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. మహాత్మా గాంధీ పేరును చరిత్ర నుంచి తొలగించాలన్న ఉద్దేశంతోనే ఇలా చేశారని విమర్శించారు. పథకం పేరుతోపాటు అమలులో తీసుకు వచ్చిన మార్పులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలకు కాంగ్రెస్ పార్టీ దిగుతుందని ఎంపీ చామల స్పష్టం చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో 2005లో ఉపాధి హామీ పథకం ప్రారంభమైందని గుర్తు చేశారు.

## సిడ్నీ దాడి ఉగ్రవాది సాజిత్‌కు భారత పాస్‌పోర్టు

- **అతను హైదరాబాద్ వాసిగా పేర్కొన్న పోలీసులు**
- **స్టూడెంట్ వీసాపై వెళ్లి ఆస్ట్రేలియాలోనే నివాసం**

హైదరాబాద్,డిసెంబర్ 16 ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఇటీవల చోటు చేసుకున్న ఉగ్రదాడి ఘటనకు సంబంధించి కీలక విషయం వెలుగులోకి వచ్చింది. బోండీ బీచ్‌లో కాల్పులు జరిపిన నిందితుల్లో ఒకడైన సాజిద్ అక్రమ్ (50) వద్ద భారత పాస్‌పోర్ట్ ఉన్నట్లు ఆస్ట్రేలియా అధికారులు గుర్తించారు. అతడు హైదరాబాద్ నుంచి పాస్‌పోర్టు పొందినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే తెలంగాణ డీజీపీ కార్యాలయం దీనిపై ప్రకటన విడుదల చేసింది. సాజిద్ అక్రమ్ హైదరాబాద్ వ్యక్తి అని వెల్లడించింది. ఇక్కడే బీకామ్ చదివిన సాజిద్ 27 ఏళ్ల క్రితం 1998లో విద్యార్థి వీసాపై ఆస్ట్రేలియా వెళ్లాడు. యూరోపియన్ యువతి వెనెరా గ్రోసోను వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమారుడు నవీద్ అక్రమ్, కుమార్తె. వీరిద్దరూ ఆస్ట్రేలియా పౌరులే. సాజిద్ అక్రమ్ ఇప్పటికీ భారత పాస్‌పోర్టునే వినియోగిస్తున్నాడు. అయితే, హైదరాబాద్‌లో అతడికి అతి తక్కువ సంబంధాలు ఉన్నాయని, ఆస్ట్రేలియాకు వలస వెళ్లాక సాజిద్ ఆరుసార్లు భారత్‌కు వచ్చాడని తెలిపింది. కుటుంబ, ఆస్తులకు సంబంధించిన వ్యవహారాల కోసమే ఇక్కడకు వచ్చాడు. హైదరాబాద్‌లో ఉన్నప్పుడు అతడికి ఎలాంటి నేర చరిత్ర లేదు. ఉగ్రవాదులతో సాజిద్‌కు సంబంధాలపై తమకేమీ తెలియదని హైదరాబాద్‌లోని కుటుంబసభ్యులు తెలిపారని తెలంగాణ డీజీపీ కార్యాలయం తమ ప్రకటనలో వెల్లడించింది. సిడ్నీలోని బోండీ బీచ్‌లోఆదివారం యూదులు 'హనుక్కా ఉత్సవం చేసుకుంటుండగా ఈ ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. సాజిద్ అక్రమ్, అతడి కుమారుడు 24 ఏళ్ల నవీద్ అక్రమ్.. విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడ్డారు. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని ఎదురుకాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో సాజిద్ హతమవ్వగా.. నవీద్‌ను పోలీసులు అరెస్టు చేశారు. వీరికి ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా(ఐసిస్)తో సంబంధాలున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు.ఆస్ట్రేలియాలోని సిడ్నీ బాండి బీచ్‌లో డిసెంబర్ 14న జరిగిన ఉగ్రదాడిలో 15 మంది మరణించగా, 40 మందికి పైగా గాయపడ్డారు. యూదుల హనుక్కా వేడుకలను లక్ష్యంగా చేసుకుని తండ్రీకొడుకులు సాజిద్ అక్రమ్ (50), నవీద్ అక్రమ్ (24) కాల్పులు జరిపారు.

దాడికి ముందు నవంబర్‌లో తండ్రీకొడుకులు ఫిలిప్పీన్స్‌కు వెళ్లి వచ్చారు. అక్కడ ఐఎస్ఐఎస్-సంబంధిత ప్రాంతాల్లో శిక్షణ తీసుకున్నారనే అనుమానాలు ఉన్నాయి. వారి వాహనంలో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోసివ్ డివైస్‌లు, హోమ్‌మేడ్ ఐఎస్ఐఎస్ జెండాలు లభ్యమయ్యాయి. దాడి ఐఎస్ఐఎస్ భావజాలం ప్రేరేపితమని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ప్రకటించారు. ఈ ఘటనపై భారత నిఘా సంస్థలు సాజిద్ కుటుంబ సభ్యుల వివరాలు సేకరిస్తున్నాయి. విషయం తెలిసిన హైదరాబాద్‌లోని అతడి బంధువులు షాక్‌కు

గురయ్యారు. దర్యాప్తు కొనసాగుతోంది. అయితే, తండ్రి చనిపోయిన సమయంలో భారతదేశానికి సాజిద్ రాలేదని పోలీసులు చెప్తున్నారు.సాజిద్ అక్రమ్ ఐఎస్ఐఎస్ ఉగ్రవాద సంస్థతో సంబంధాలు కలిగి ఉన్నట్లు కుటుంబ సభ్యులకు తెలియదని పోలీసులు అంటున్నారు. సాజిద్ అక్రమ్, అతని కుమారుడు నవీద్ ఉగ్రవాదం వైపు వెళ్ళడానికి స్థానిక ప్రభావం లేదని గుర్తించారు. 1998 సమయంలో సాజిద్ అక్రమ్ పై భారతదేశంలో ఎటువంటి కేసులు లేవని పోలీసులు అంటున్నారు.

## సింగరేణి సిఎండిగా కృష్ణ భాస్కర్

హైదరాబాద్,డిసెంబర్ 16 సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఐఏఎస్ అధికారి కృష్ణ భాస్కర్‌ను నియమించారు. ప్రస్తు తం టీజీ జెన్‌కో సీఎండీ గా పనిచేస్తూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేక కార్యదర్శిగా కొనసాగు తున్న 2012 ఐఏఎస్ అధికారి కృష్ణ భాస్కర్ ను తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు సింగరేణి ఇన్‌చార్జి చైర్మన్‌గా కొనసాగించనున్నారు. ప్రస్తుతం సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనసాగుతున్న బలరాం పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో కృష్ణ భాస్కర్‌ను నియమించారు. గతంలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా సుదీర్ఘకాలం పనిచేసిన కృష్ణ భాస్కర్ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని జెన్కోలో చైర్మన్‌గా కొనసాగుతున్నారు.

# మోదీ జోర్డాన్ పర్యటన ఫలప్రదం

➢ మొదటి పేజీ తరువాయి

వెల్లడించారు. తన పర్యటన సందర్భంగా రాజు అబ్దుల్లా-2, జోర్డాన్ ప్రజలు కనబరిచిన అసాధారణ స్నేహశీలతను కొనియాడారు. అబ్దుల్లా-2తో తాను జరిపిన చర్చలు భారత్-జోర్డాన్ ప్రజల పురోగతి, శ్రేయస్సు దిశగా కొత్త బాటలు పరుస్తాయని ఉద్ఘాటించారు. జోర్డాన్ పర్యటన సందర్భంగా తొలిరోజు సోమవారం ఇరుదేశాల ప్రతినిధుల సమావేశానికి ముందు మోదీ, అమాన్‌లోని హుస్సేనియా ప్యాలెసలో అబ్దుల్లా-2తో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. మంగళవారం మోదీ-అబ్దుల్లా-2 ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఇరుదేశాల మధ్య పరస్పర విశ్వాసంతో సుదీర్ఘకాలంగా సత్సబంధాలు కొనసాగుతున్నాయని ఇరుదేశాధినేతలు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. జోర్డాన్‌తో ద్వైపాక్షిక సంబంధాలు ఏర్పడి 75 ఏళ్లు అవుతున్న సందర్భంగా రాజు అబ్దుల్లా-2 ఆహ్వానం మేరకు మోదీ ఆ దేశంలో పర్యటించారు. భారత ప్రధాని ఒకరు ఆ దేశంలో పర్యటించడం 37 ఏళ్ల అనంతరం ఇదే తొలిసారి. మూడు దేశాల పర్యటన కోసం సోమవారం ఢిల్లీ నుంచి బయలుదేరిన మోదీ, తన జోర్డాన్ పర్యటన ముగియడంతో మంగళవారం ఇథియోపియా వెళ్లారు. ఈ సందర్భంగా దేశ ప్రధాని అబియ్ అహ్మద్ అలీతో ద్వైపాక్షిక సంబంధాలపై మోదీ చర్చించారు. అంతకుముందు ఇథియోపియా రాజధాని అడిస్ అబాబాకు చేరుకున్న మోదీకి విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. అబియ్ అహ్మద్ అలీ స్వయంగా విమానాశ్రయానికి విచ్చేసి మోదీకి స్వాగతం పలికారు. అనంతరం మోదీని కారులో ఎక్కించుకొని తాను స్వయంగా డ్రైవ్ చేస్తూ హోటల్‌కు తీసుకెళ్లారు. ఇథియోపియా అత్యున్నత పురస్కారమైన 'గ్రేట్ హానర్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా'ను ఆయన మోదీకి ప్రదానం చేశారు.

## పోలీసులకు చిక్కిన 17మంది మావోలు

➢ మొదటి పేజీ తరువాయి

తీసుకున్నట్లు సమాచారం. మంగళవారం ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్ (యూ )లో 15 మంది మావోయిస్టులు పోలీసులకు చిక్కారు. పట్టుబడ్డ వారిలో 9 మంది మహిళలు ఉండగా 7 పురుషులు ఉన్నట్టు సమాచారం. అలాగే వారిలో మావో అగ్రనేత బడే చొక్కారావు అలియాస్ దామోదర్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వారందనీ హైదరాబాద్ డీజీపీ కార్యాలయానికి తరలిస్తున్నారు. మావోయిస్టులు పట్టుబడటంపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# నేడు మూడో విడత పంచాయతీ సమరం

➢ మొదటి పేజీ తరువాయి

మంది అభ్యర్థులు బరిలోకి దిగారు. 11 సర్పంచి స్థానాలకు నామినేషన్లు దాఖలు కాలేదు. రెండు గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు నిలిపివేశారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. మధ్యాహ్నం 1 గంటవరకు పోలింగ్ నిర్వహించి అనంతరం 2 నుంచి కౌంటింగ్ ప్రారంభిస్తారు. ఈ మేరకు ఎన్నికల అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. పోలింగ్ జరిగే గ్రామాల్లో నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయి. ర్యాలీలకు అనుమతి లేదు. ఈ ఎన్నికతో ఇక పంచాయితీ ఎన్నికల తంతు పూర్తవుతుంది. మొత్తం గ్రామాల్లో కొత్త సర్పంచ్‌ల పాలన సాగనుంది.

# యమున ఎక్స్‌ప్రెస్ వే మీద బస్సులు, కార్లు ఢీ

➢ మొదటి పేజీ తరువాయి

పాలయ్యారు. మంగళవారం ఉదయం నాలుగున్నర ప్రాంతంలో యమున ఎక్స్‌ప్రెసవే మీద పొగమంచు కారణంగా.. 8 బస్సులు, 3 కార్లు ఢీకొన్నాయి. మంటలు అలుముకొని వాహనాలు దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో 13 మంది మృత్యువాత పడ్డారు. 43 మంది గాయపడ్డారు. ఆగ్రా-నోయిడా మార్గంలో ఈ ప్రమాదం జరిగిందని, దట్టమైన పొగమంచు అలుముకోవటంతో, ఎదుటనున్న వాహనాలు కనిపించక ఈ ఘటన చోటుచేసుకుందని పోలీసు అధికారులు వెల్లడించారు. యూపీలోనే బరాబంకీ జిల్లాలో ఓ వాహనాన్ని మరో వాహనం ఓవర్‌టేక్ చేస్తున్న క్రమంలో పొగమంచు కారణంగా ప్రమాదం చోటుచేసుకుందని, ఈ ఘటనలో ఇద్దరు చనిపోయారని పోలీసులు తెలిపారు. ఉన్నావ్ జిల్లాలో ముందున్న రోడ్డు సరిగా కనిపించక ఓ వాహనం డివైడర్‌కు ఢీకొనటంతో.. నలుగురు ప్రాణాలు కోల్పోయారు. సోమవారం రాత్రి మీరట్ జిల్లాలో పొగమంచు కారణంగా ఓ వాహనం బ్రిడ్జి మీది నుంచి నదిలో పడిపోయిన ఘటనలో ఇద్దరు మరణించారు. బస్తి జిల్లాలో ఉర్సుకు వెళ్తున్న యాత్రికులతో కూడిన బస్సు, ఓ లారీ ఢీకొన్న ఘటనలో నలుగురు మరణించగా, 11 మంది గాయపడ్డారు. కాగా, పొగమంచు, ప్రతికూల వాతావరణం కారణంగా మంగళవారం శంషాబాద్ విమానాశ్రయంలో విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. శంషాబాద్ నుంచి ఢిల్లీ, ముంబై, గోవా, మధురై, పట్నా, చెన్నై, అహ్మదాబాద్‌లకు వెళ్లాల్సిన 14 విమానాలు రద్దయ్యాయి.

## బీబీసీపై ట్రంప్ 90వేల కోట్ల దావా

వాషింగ్టన్, డిసెంబరు 16: అమెరికాలోని క్యాపిటల్ హిల్‌పై దాడి సందర్భంగా తాను చేసిన ప్రసంగాన్ని ఎడిట్ చేసి ప్రసారం చేసినందుకుగాను నష్టపరిహారం చెల్లించాలంటూ బీబీసీపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దావా వేశారు. అలాగే, చట్ట నిబంధలను ఉల్లంఘించి అక్రమ వ్యాపార పద్ధతులకు బీబీసీ పాల్పడుతోందని కూడా ఆయన ఆరోపించారు. ఈ రెండు కారణాల రీత్యా, ఒక్కో దానికి 5బిలియన్ డాలర్లు చొప్పున మొత్తం 10 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.90వేల కోట్లు) చెల్లించాలని 33 పేజీల దావా పత్రంలో ట్రంప్ డిమాండ్ చేశారు. గెలుపును తస్కరించారంటూ అప్పటి అధ్యక్షుడు బైడెన్‌కు వ్యతిరేకంగా 2021 జనవరి ఆరో తేదీన క్యాపిటల్ హిల్‌పై దాడికి ట్రంప్ మద్దతుదారులు సిద్ధమయ్యారు. వారిని ఉద్దేశించి ట్రంప్ గంటసేపు మాట్లాడారు. 'ట్రంప్- రెండో చాన్స్' పేరిట ఈ ప్రసంగాన్ని 2024 ఎన్నికలకు ముందు బీబీసీ ప్రసారం చేసింది. 'ఘోరంగా పోరాడదాం..' అంటూ చేసిన వ్యాఖ్యలను ప్రధానం చేసి, 'శాంతియుతంగా ప్రదర్శన నిర్వహిద్దాం.. దేశభక్తిని ప్రదర్శిద్దాం..' అన్న అభ్యర్థనలను మాత్రం తొలగించి తన ప్రసంగాన్ని ప్రసారం చేశారనేది ట్రంప్ ప్రధాన ఆరోపణ. పొంతన లేని రెండు వేర్వేరు భాగాలను ఒకచోట అతికించడం ద్వారా తన మాటలను వక్రీకించారని ట్రంప్ తన దావా పత్రంలో ఆరోపించారు. తనను అవమానించి, పరువు తీసి, రాజకీయంగా నష్టం కలిగించాలనే తప్పుడు, మోసపూరిత ఉద్దేశాలతోనే బీబీసీ ఈ చర్యకు పాల్పడిందని ఆరోపించారు. అయితే.. ఈ వ్యవహారంలో ట్రంప్‌కు గతంలోనే బీబీసీ క్షమాపణలు తెలిపింది.

# పలు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా మంగళవారం పలు ప్రాంతాల్లో పర్యటించారు.గోదావరి వద్ద సమ్మక్క%-%సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ పనులను పర్యవేక్షించి, పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రజల విశ్వాసాలకు, సంప్రదాయాలకు అనుగుణంగా నాణ్యమైన నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు సూచనలు చేశారు.అనంతరం గోదావరి వద్ద స్మశాన వాటికను సందర్శించారు. అక్కడి సౌకర్యాలు, నిర్వహణ అంశాలను పరిశీలించి అవసరమైన అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు.అంతకు ముందు ప్రభుత్వ జూనియర్ కళాశాల కోసం కేటాయించిన స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించే దిశగా త్వరితగతిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహంకాళి స్వామి డి బాలరాజు పెద్దలి ప్రకాష్ ముస్తఫా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



# సర్పంచి కుర్చీ కోసం నేడే తుది పోరు

- నువ్వా నేనా అన్నట్టుగా గ్రామ పంచాయతీ ఎన్నికలు
- జాతర వాతావరణంలో గ్రామాలు

దొమ్మటి రాజేష్ పెద్దపల్లి ప్రతినిధి

పెద్దపల్లి జిల్లాలో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు నేడు ఉత్కంఠభరిత వాతావరణంలో జరుగుతున్నాయి. సర్పంచి పదవి కోసం సాగుతున్న పోరు "నువ్వా నేనా" అనే స్థాయికి చేరుకోవడంతో పెద్దపల్లి, సుల్తానాబాద్, ఓదెల, ఎలిగేడు మండలాల్లోని గ్రామాలు రాజకీయంగా హోరెత్తుతున్నాయి జాతర వాతావరణాన్ని తలపిస్తున్న గ్రామాలుసర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో సుదూర ప్రాంతాల్లో ఉన్న వారిని కూడా అభ్యర్థులు గ్రామాలకు సొంత ఖర్చులతో రప్పించుకుని ఏర్పాట్లు చేశారు. దీంతో ప్రతి ఇంట్లో వచ్చిన చుట్టాలతో కలకలాడుతున్నాయి . వారి ఓటును తమవైపు మలుపుకునేందుకు అభ్యర్థులు వారి వెంట తిరుగుతూ తైలాలు అందించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. వేర్వేరు చోట్ల సిట్టింగ్లు ఏర్పాటు చేసి ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు సన్నహాలు చేస్తున్నారు. కొంతమంది అభ్యర్థులు వార్డుల వారీగా మటన్ చికెన్ లతో భోజనాలు, చేసి మద్యం తో విందులు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఎన్నికలు జరిగే గ్రామాల్లో జాతర వాతావరణం కనిపిస్తుంది






## ఎస్సీ రిజర్వేషన్లు ఉన్నచోట పెద్ద సంఖ్యలో పోటీ

ఈ దశలో నాలుగు మండలాల్లో మొత్తం 91 గ్రామ పంచాయతీలకు గాను 6 పంచాయతీలు ఏకగ్రీవం కాగా, 85 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ముఖ్యంగా ఎస్సీ రిజర్వేషన్లు ఉన్న గ్రామాల్లో అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో పోటీ ఉత్కంఠభరితంగా మారింది.

## అభ్యర్థులకు అంతుచిక్కని ఓటర్ నాడి..!

ఎన్నికల ప్రచారం మొత్తం అభ్యర్థులు ఓటర్ల నాడిని పట్టుకునేందుకు శ్రమించినా, చివరి క్షణాల్లో ఓటర్ల వైఖరి స్పష్టంగా బయటపడటం లేదు. ఎవరు అడిగినా స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా, అభ్యర్థులను అయోమయంలో పడేస్తున్నారు.ఎవరెల్లి అడిగినా "మీకే మా ఓటు" అంటున్న ఓటర్లు..!గ్రామాల్లో అభ్యర్థులు, వారి అనుచరులు ఎవరిని కలిసినా "మీకే మా ఓటు" అనే సమాధానమే వినిపిస్తోంది. దీంతో అసలు ఫలితం ఎలా ఉంటుందన్న అంచనాలు రాజకీయ వర్గాలకు కూడా అందని పరిస్థితి నెలకొంది.అభ్యర్థి ఎంపికపై ముందే ఫిక్స్ అవుతున్న ఓటర్లు

అయితే, రాజకీయ విశ్లేషకుల అంచనాల ప్రకారం చాలా మంది ఓటర్లు తమ అభ్యర్థిని ముందే నిర్ణయించుకున్నారని తెలుస్తోంది. బహిరంగంగా మాత్రం తటస్థంగా కనిపిస్తూ, ఓటు విషయంలో స్పష్టమైన నిర్ణయంతో ఉన్నారని అంటున్నారు.

## గెలుపుపై ఎవరి ధీమా వారిదే!

ప్రతి అభ్యర్థి, వారి మద్దతుదారులు గెలుపుపై పూర్తి విశ్వాసంతో ఉన్నారు. "ఈసారి మా వారిదే సర్పంచి" అంటూ గ్రామాల్లో చర్చలు జోరుగా సాగుతున్నాయి. చివరి నిమిషం వరకూ వాదోపవాదాలు కొనసాగుతున్నాయి.

## విచ్చలవిడిగా డబ్బుల పంపిణీ

## ఏరులై పారుతున్న మద్యం

ఎన్నికల వేళ డబ్బుల పంపిణీ, మద్యం ప్రవాహంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.కొన్ని గ్రామాల్లో ఓటుకు 5000 వరకు పంపిణీ చేస్తున్నట్టు తెలుస్తుంది. కొన్ని గ్రామాల్లో రాత్రివేళల్లో అక్రమంగా డబ్బులు, మద్యం పంపిణీ జరుగుతోందన్న సమాచారం అధికారులకు చేరింది. దీంతో ఎన్నికల అధికారులు అప్రమత్తమయ్యారు.

## దశ ఎన్నికల సమగ్ర ఏర్పాట్లు

నాలుగు మండలాల్లో %×××% దశ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది.మొత్తం ఓటర్లు: 1,44,573మొత్తం వార్డులు: 852ఏకగ్రీవం: 215ఎన్నికలు: 636జోన్లు: 16రూట్లు: 35బస్సులు: 59వెబ్‌కాస్టింగ్ కేంద్రాలు: 67పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేయడంతో పాటు, వెబ్‌కాస్టింగ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోంది.

## నేడే తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. అనంతరం ఒంటి గంట నుంచి రెండు గంటల వరకు భోజన విరామం ఉంటుంది. ఆ తర్వాత వార్డుల వారిగా ఓట్ల లెక్కింపు చేపట్టి, ఫలితాలను ప్రకటించనున్నారు. ఫలితాల అనంతరం సంబంధిత గ్రామ పంచాయతీల్లో ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించనున్నారు.

## అభ్యర్థుల్లో కొనసాగుతున్న ఉత్కంఠ

పోలింగ్ పూర్తయ్యే వరకూ, లెక్కింపు ప్రారంభమయ్యే దాకా అభ్యర్థుల్లో ఉత్కంఠ తారాస్థాయికి చేరింది. పోలింగ్ శాతం తమకు అనుకూలంగా ఉంటుందా? చివరి క్షణంలో ఓటర్ల తీరు ఎలా ఉంటుందన్న ఆందోళన అందరిలోనూ కనిపిస్తోంది. "చివరి ఓటు పడే వరకూ ఏమీ చెప్పలేం" అన్న భావన గ్రామ రాజకీయ వర్గాల్లో స్పష్టంగా కనిపిస్తోంది.




## విటిసి లో 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 16 అక్షరం న్యూస్:

సింగరేణి వ్యాప్తంగా ఈనెల 8 నుండి 20 వరకు నిర్వహిస్తున్న 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను పురస్కరించుకొని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని విటిసి ని భద్రతా తనిఖీ బృందం కన్వీనర్ జి.వి.కోటిరెడ్డి, సభ్యులు పర్యటించారు. వారికి ముందుగా విటిసి అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు.ముఖ్య అతిథిగా అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు పాల్గొన్నారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్ జి.వి.కోటిరెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థలో విధులు నిర్వహించే ఉద్యోగులకు ముందుగా విటిసి శిక్షణ నుంచే భద్రత, క్రమశిక్షణ పై అవగాహన కల్పించడం జరుగుతుందని, అనుక్షణం భద్రతాతో విధులు నిర్వహించాలని అన్నారు.తదుపరి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ విటిసి లో నేర్పినటువంటి భద్రతా నియమాలను పాటిస్తూ, అందరం కలిసికట్టుగా పనిచేస్తూ సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చిదిద్దాలని, గైర్హాజరు కాకుండా విధులు నిర్వహించాలని, బాగా చదువుకున్న వారు అంతర్గత పరీక్షలు రాసి పదోన్నతులు పొందాలన్నారు. అనంతరం తనిఖీ బృందం సంబంధిత రికార్డులను పరిశీలించారు.కార్యక్రమంలో ఎస్వోటూజియం బండి సత్యనారాయణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జి.శంకర్, తనిఖీ బృందం సభ్యులు వి.వి.మధుకర్, వి.వెంకటరాజు, మేనేజర్ సుజీత్, డివై ఎస్ఇ ఎ.శ్రీనివాస్, శిక్షకులు యం.వీరన్న, ఎన్.సాంబయ్య, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావుకు ఘన సన్మానం



రామగిరి,(పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 16 అక్షరం న్యూస్:

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీనగర్ వాసులు మంగళవారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావును ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు వారికి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఇటీవల లక్ష్మీనగర్‌లో నెలకొన్న విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలపై ఇప్పటికే వినతిపత్రం అందజేసిన నేపథ్యంలో, వాటిని ప్రాధాన్యతగా పరిష్కరించాలని సర్పంచ్‌ను కోరారు. గ్రామ అభివృద్ధితో పాటు కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు తమ సహకారం ఉంటుందని సర్పంచ్ పల్లె ప్రతిమ హామీ ఇచ్చినట్లు కాలనీవాసులు తెలిపారు. ప్రజల సమస్యలను సానుకూలంగా విని స్పందించిన సర్పంచ్‌పై విశ్వాసం వ్యక్తం చేస్తూ, అభివృద్ధి పనుల్లో కలిసి నడుస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనగర్ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి భరోసాగా నిలిచిన దాతృత్వం... శ్రీ భగవతి యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన దేవరకొండ శ్రీనివాస్ కుటుంబానికి శ్రీ భగవతీ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఇద్దరు ఆడ పిల్లలతో, ఎటువంటి స్థిర ఆదాయం లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఈ నిరుపేద కుటుంబానికి భరోసాగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సహాయకార్యక్రమం నిర్వహించారు.శ్రీ భగవతీ యూత్, ఎన్ టి పిసి కృష్ణానగర్ కు చెందిన దాతల సహకారంతో మొత్తం రూ.1,25,116.00లను చెక్ రూపంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. అకస్మాత్తుగా కుటుంబ పెద్దను కోల్పోయిన నేపథ్యంలో, ఈ సహాయం వారి తక్షణ అవసరాలకు తోడ్పడడమే కాకుండా, సమాజం తమతో ఉందనే ఆత్మవిశ్వాసాన్ని కలిగించిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు కంకటి రవి గౌడ్‌తో పాటు వొల్లాల సురేష్, అనుమ రాజేశం, ఎలిని నారాయణ, కాసనగొట్టు ప్రభాకర్, ముసిపట్ల సాగర్ రెడ్డి, మామిడాల చంద్రయ్య, చింతల ప్రసాద్, దేవరకొండ శంకర్ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని మరింత బలోపేతం చేస్తాయని, అవసరంలో ఉన్న కుటుంబాలకు చేయూతనిచ్చే దిశగా యువత ముందుండాలని వక్తలు పిలుపునిచ్చారు. ఇంకా ఎవరైనా దాతలు ఉంటే నేరుగా వారి ఫోన్ పే నెంబర్. 8519856891 కు పంపాలని భగవతి యూత్ అధ్యక్షులు కంకటి రవిగౌడ్ తెలిపారు.

# మూడవ విడత పంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్

- శాంతియుత, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణే లక్ష్యం: పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరగనున్న మూడవ విడత పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ మూడవ విడత సుల్తానాబాద్, ఎలిగేడు, పెద్దపల్లి, ఓదెల లలో మూడవ విడుత 04 మండలాలలో 91 గ్రామపంచాయతీలు 852 పోలింగ్ కేంద్రాలలో, 121 పోలింగ్ లొకేషన్స్, లిమంచిర్యాల జోన్ పరిధిలోలి .. మంచిర్యాల జోన్ పరిధిలో భీమారం, చెన్నూర్, జైపూర్, కోటపల్లి, మందమర్రి 05 మండలాలలో102 గ్రామపంచాయతీలు, 868 పోలింగ్ కేంద్రాలలో,128పోలింగ్ లొకేషన్స్. మొత్తం రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధి లో 1720



వె౦౦త్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు-1167, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు- 563 కలవు.

**మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు**

డీసీపీ -02, ఏసీపీ -07, సీఐలు -32, ఎస్ఐలు - 97, ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు-270, కానిస్టేబుళ్లు - 520, హోం గార్డులు -240, ఆర్మడ్ సిబ్బంది -190, టీమ్స్-54, రూట్ మొబైల్ పార్టీలు -57,మిగతా సిబ్బంది సుమారు 200 మంది, మొత్తంగా సుమారు 1700 మంది పోలీస్ మరియు భద్రతా సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.సున్నితమైన (క్రిటికల్), అత్యంత సున్నితమైన పోలింగ్ కేంద్రాల్లో సిబ్బంది ఏర్పాటు తోపాటు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ , క్విక్ రెస్పాన్స్ టీమ్స్‌ను సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. ఓటింగ్, కౌంటింగ్ సమయంలో పరిస్థితిలను నిరంతరం గమనిస్తూ ప్రత్యేక నిఘా ఉంచడం జరిగింది అని తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు, బెదిరింపులు, గొడవలు, అక్రమ మద్యం, డబ్బు పంపిణీ వంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు మరియు ప్రజలు పోలీసులకు సహకరించాలని సీపీ విజ్ఞప్తి చేశారు.

## 3వ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 85 గ్రామ పంచాయతీలు, 636 వార్డులలో పోలింగ్ నిర్వహణ
- ఎన్నికల విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి
- మూడవ విడత ఎన్నికలు జరిగే మండలాల్లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్-16 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లాలో 3వ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వ ఏర్పాట్లు సిద్ధం చేశామని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.మంగళవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి లిమూడవ విడత పంచాయతీ ఎన్నికలు జరిగే పెద్దపల్లి, సుల్తానాబాద్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఓదెల మోడల్ స్కూల్, ఎలిగేడు మండలంలోని ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ డి.వేణులి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పెద్దపల్లి, ఎలిగేడు, సుల్తానాబాద్ ఓదెల మండలాల లోని 91 గ్రామ పంచాయతీలు, 852 వార్డులలో 3వ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల చేశామని, 6 గ్రామ పంచాయతీలు, 215 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని, ప్రస్తుతం లి85 గ్రామ పంచాయతీలు, 636 వార్డులలో పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారులిపోలింగ్ బృందాలు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి సంబంధిత సామాగ్రి సరి చూసుకొని బయలు దేరాలని, గ్రామాలలో ఉదయం 7 గంటలకు సకాలంలో పోలింగ్ ప్రారంభించాలని, ప్రతి 2 గంటలకు రిపోర్ట్ పంపాలని అన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత లంచ్ త్వరగా పూర్తి చేసుకుని, మధ్యాహ్నం రెండు గంటల వరకు కౌంటింగ్ ప్రారంభించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఉప సర్పంచ్ ఎన్నికలు సైతం అదే రోజు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. 67 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పరిధిలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అధికారులు తమ ఎన్నికల విధులను కట్టుదిట్టంగా నిర్వహిస్తూ ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ జడ్పీ సీఈఓ నరేందర్, తహసీల్దార్ లు రాజయ్య, యాకన్న,బషీరోద్దీన్, ధీరజ్ ,ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపునివ్వాలి

- విద్యారంగ సమస్యలపై అలుపెరగని ఉద్యమం..
- తపస్ జిల్లా అధ్యక్షుడిగా ముస్కుల సునీల్ రెడ్డి నియామకం..



పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్16 అక్షరం న్యూస్‌బీ

ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల సాధనకై తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) అలుపెరగని ఉద్యమాలను చేపడుతోందని జోన్ ఎన్నికల పరిశీలకులు వీరమల్ల వెంకటరమణారావు అన్నారు. తపస్ జిల్లా, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ఎన్నికలో భాగంగా మంగళవారం జిల్లా కార్యనిర్వాహకవర్గ సమావేశం సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణారావు మాట్లాడుతూ, ప్రభుత్వం పిఆర్సిని వెంటనే ప్రకటించాలని, 2010కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపునివ్వాలని డిమాండ్ చేశారు. మోడల్ పాఠశాల ఉపాధ్యాయులకు 010 పద్దుకింద వేతనాలు చెల్లించాలని, కేజీబీవీలలో పనిచేస్తున్న ఉద్యోగులకు మినిమం టైంస్కేల్ ఇవ్వాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. అనంతరం జిల్లా, మండల అధ్యక్ష్య ప్రధాన కార్యదర్శి ఎన్నికలు నిర్వహించారు. తపస్ జిల్లా అధ్యక్షుడిగా ముస్కుల సునీల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుండవేని జగన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో జోన్ ఎన్నికల పరిశీలకులు డాక్టర్ వెంకటేష్, జిల్లా ఎన్నికల అధికారి బోనగిరి దేవయ్య, రాష్ట్ర బాధ్యులు, జిల్లా బాధ్యులు, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- ప్రైవేట్ ఆస్పత్రులు కచ్చితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ
- పెద్దపల్లిలో ప్రైవేట్ ఆసుపత్రుల తనిఖీలు



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 16 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లి పట్టణంలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్%-%2010 అమలును పకడ్బందీగా చేపట్టేందుకు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. వి. వాణిశ్రీ పలు ప్రైవేట్ ఆసుపత్రులను మంగళవారం తనిఖీ చేశారు.పెద్దపల్లి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. వి. వాణిశ్రీ మంగళవారం పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను సందర్శించారు. రిజిస్ట్రేషన్ రిన్యూవల్‌కు దరఖాస్తు చేసుకున్న ఉమ డెంటల్ క్లినిక్, లోటస్ హాస్పిటల్‌లలో ఆమె తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా డా. వాణిశ్రీ మాట్లాడుతూ అల్లోపతి, ఆయుర్వేద, హోమియో, సిద్ధ, యునాని వైద్య విభాగాలకు చెందిన క్లినిక్స్, ఆసుపత్రులు, క్లినికల్ ల్యాబ్‌లు, డయాగ్నొస్టిక్ కేంద్రాలు, ఫిజియోథెరపీ కేంద్రాలు తప్పనిసరిగా క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 2010 ప్రకారం జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీలో నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదు లేకుండా నిర్వహించడం చట్టవిరుద్ధమని హెచ్చరించారు.ఇంకా రిజిస్ట్రేషన్ చేయించుకోని హెల్త్ ఫెసిలిటీలు ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. తాత్కాలిక, శాశ్వత రిజిస్ట్రేషన్ పొందిన ఎస్టాబ్లిష్‌మెంట్‌ల వివరాలను జిల్లా వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని, వాటిపై అభ్యంతరాలు ఉంటే వెబ్‌సైట్‌లో ప్రదర్శించిన తేదీ నుంచి 30 రోజుల లోపు తగిన ఆధారాలతో తెలియజేయాలని పేర్కొన్నారు.ఈ తనిఖీల్లో వైద్య అధికారి డా. లక్ష్మీ భవానీ, డిప్యూటీ మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బిటీ రోడ్డును పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 16 అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా టియుఎఫ్ఐడిసి నిధులు 70 లక్షల రూపాయలతో శుభాష్ నగర్ లో శ్రీనిక హాస్పిటల్ నుండి శుభాష్ విగ్రహం వరకు బిటీ రోడ్డు పనులను మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ పరిశీలించారు ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఆదేశాల మేరకు శుభాష్ నగర్ లో బిటీ రోడ్డు పనులు చేపట్టడం జరిగింది అని ఇప్పటికే మురికి కాలువలు డ్రైనేజ్ నిర్మించడం నూతన విద్యుత్ స్థంభలు ఏర్పాటు చెయ్యడం జరిగింది అని ఈ రోడ్డు పూర్తి అయినట్లయితే జెండా చౌరస్త వరకు బైపాస్ రోడ్డుగా ప్రజలకు అందుబాటులో వస్తుంది అని రోడ్డు విస్తరణ పనులను మొదటి నుండి మా మున్సిపల్ వారికి సహకరిస్తున్న ప్రజలకు మరియు వ్యాపారస్థులకు పేరు పేరున మా మున్సిపల్ తరుపున ఎమ్మెల్యే తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నామని అన్నారు అలాగే ఇంక ఏమైనా పనులు మిగిలి ఉన్నట్లయితే మా దృష్టికి తీసుకవస్తే వెంటనే పూర్తి చేస్తామని అన్నారు ఈకార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్ మున్సిపల్ సిబ్బంది, నాయకులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి కృష్ణానగర్లో శరీర దానంకు తల్లి, బిడ్డ అంగీకారం..!

- ఆదర్శంగా నిలిచిన తల్లి, బిడ్డ
- అభినందించిన సదాశయ ఫౌండేషన్



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ఎన్టీపీసీ కృష్ణా నగర్‌లో నివసిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సామ శిరీష, ఆమె తల్లి శారద తీసుకున్న నిర్ణయం సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. తమ మరణానంతరం నేత్రాలు, అవయవాలతోపాటు శరీరాన్ని కూడా దానం చేస్తామని ప్రకటిస్తూ మానవత్వానికి కొత్త నిర్వచనం ఇచ్చారు.పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఉప్పట్ల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా సేవలందిస్తున్న శిరీష, విద్యతో పాటు విలువలు కూడా బోధించాల్సిన బాధ్యతను ఆచరణలో చూపించారు. మంచిర్యాలలో నివసిస్తున్న ఆమె తల్లి శారద%ౌ% సదాశయ ఫౌండేషన్ నిర్వహిస్తున్న అవయవదాన అవగాహన కార్యక్రమాల ప్రభావంతో ఈ మహత్తర నిర్ణయానికి వచ్చారు.మరణానంతరం ఇతరులకు చూపు, జీవితం అందించడంతో పాటు మెడికల్ కాలేజీ విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా శరీరాన్ని దానం చేయాలని శారద తన కూతురు శిరీషకు తెలియజేశారు. తల్లి ఆలోచనను గౌరవించిన శిరీష కూడా అదే బాటలో నడుస్తానంటూ తల్లితో పాటు తాను కూడా అవయవాలు, శరీరాన్ని దానం చేస్తానని అంగీకరించారు.ఈ మేరకు మంగళవారం ఎన్టీపీసీ కృష్ణా నగర్‌లో తల్లి, బిడ్డ ఇద్దరూ తమ అంగీకార పత్రాలను సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు, జిల్లా సలహాదారు తడబోయిన్న రామన్న వారిని శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ ఆదర్శ నిర్ణయాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, చంద్రమౌళి, భీష్మాచారి, వాసు, వెద్దీ అనంతరాములు, కవిత, రఘురాం తదితరులు ప్రశంసించారు.

## సిటు మురికి కాల్వ పై దృష్టి సారించండీ

- నూతన సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు వినతి



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 16 అక్షరం న్యూస్:

సెంటినరీ కాలనీ లోని సీటు క్వార్టర్ల లో మురికి కాల్వ పై దృష్టి సారించాలని రత్నాపూర్ నూతన సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు అర్జీ 3 జి.ఎం నరేంద్ర సుధాకర్ రావు ను కోరారు. గ్రామంలోని లక్ష్మీ నగర్ ప్లాట్స్ లో మంగళవారం ఆమె పర్యటించారు. క్వార్టర్ల నుండి వచ్చిన మురుగునీరు భారీగా రోడ్డు పక్కన నిలిచి దుర్వాసన వస్తుందని ఆమె అన్నారు.వెంటనే అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు.

## రత్నాపూర్ ఎల్లమ్మ దేవాలయంలో చోరీ




రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 16 అక్షరం న్యూస్:

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ దేవాలయం లో సోమవారం రాత్రి చోరీ జరిగింది. దేవాలయంలో అర తులం బంగార పుస్తేలు, గుండ్లు, 12 తులాల వెండి సామాగ్రి, వడ్డాణాలు, పుస్తెలు ఎత్తుకెళ్లారు. హుండీ పగలగొట్టి, దూరంగా పొదలలో పడేశారు. పూర్తిగా వీటి విలువ సుమారు రూ. 63 వేల వరకు ఉంటుందని గౌడ సంఘం పెద్దమనిషి ముక్కర కుమార్ రామగిరి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఎస్ ఐ టి శ్రీనివాస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. రామగుండం కమిషనరేట్ నుండి డాగ్స్ స్క్వాడ్ వచ్చి పరిశీలించాయి.

# తెలంగాణలోని వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో పీఎంజీఎస్ వై ద్వారా 1,023 కి. మీ. రోడ్లు...

- పీఎంజీఎస్ వై ద్వారా 1,023 కి. మీ. రోడ్లు...
- రహదారుల సమస్యలపై పార్లమెంట్ లో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వక సమాధానం ఇచ్చిన కేంద్రమంత్రి
- నిర్మాణ నాణ్యత పర్యవేక్షణ, నిధుల వివరాలను కోరిన రామసహాయం .



ఖమ్మం/ స్టాప్ రిపోర్టర్ డిసెంబర్ 16 (అక్షరం న్యూస్)న్యూ ఢిల్లీ: తెలంగాణ రాష్ట్రంలోని వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ( పిఎంజీఎస్ వై ), ఆర్సిపిఎల్ డబ్ల్యూఈఏ ఆధ్వర్యంలో 1,023 కి. మీ. రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్ వెల్లడించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా మంగళవారం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తెలంగాణలోని వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో రహదారుల అనుసంధానంపై లోక్‌సభలో ప్రశ్నించారు. దీనికి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్ లిఖితపూర్వక సమాధానం ఇస్తూ..తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా రహదారి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.తెలంగాణలో 146 రహదారి పనులు, 112 వంతెనల నిర్మాణం.. ఆర్‌సీపీఎల్‌డబ్ల్యూఈఏ కింద తెలంగాణకు 146 రహదారి పనులు, 112 వంతెనలు మంజూరు చేసినట్లు కేంద్ర సహాయ మంత్రి వెల్లడించారు. మొత్తం 1,023కిలోమీటర్లు కాగా... రూ.681.15 కోట్ల వ్యయంతో ఇప్పటివరకు 39 రహదారి పనులు (478 కి.మీ.), 50 వంతెనల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. మిగిలిన పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని, 2026 మార్చి నాటికి పూర్తి చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.నాణ్యతనిధులపై కేంద్ర పర్యవేక్షణ పిఎంజిఎస్ వై కింద చేపడుతున్న రహదారి పనుల నాణ్యతపై మూడు స్థాయిల పర్యవేక్షణ వ్యవస్థ అమల్లో ఉందని కేంద్రం వివరించింది. ఎన్‌ఆర్‌ఐడీఏ సాంకేతిక పరిశీలన, జాతీయ%-%రాష్ట్ర స్థాయి నాణ్యత తనిఖీలు, సీఏజీ ఆడిట్‌ల ద్వారా నిర్మాణ నాణ్యతను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. నిధుల సకాల విడుదల కోసం రాష్ట్రాలతో నిరంతర సమీక్షలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.జాతీయస్థాయిలో ఇలా..2016లో ప్రారంభించిన ఆర్‌సీపీఎల్‌డబ్ల్యూఈఏ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్, బిహార్, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోని 44 వామపక్ష ప్రభావిత జిల్లాల్లో రహదారి అనుసంధాన పనులు కొనసాగుతున్నాయని కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 12,212 కి.మీ. రహదారులు, 701 వంతెనలు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఇందులో 9,764 కి.మీ. రహదారులు, 528 వంతెనలు పూర్తయ్యాయని, మొత్తం వ్యయం రూ.9,339.74 కోట్లు అని వివరించారు.

## బోదులబండ సర్పంచ్ విజయం పాలేరు గర్వకారణం దయాకర్ రెడ్డి



ఖమ్మం/స్టాప్ రిపోర్టర్ డిసెంబర్ 16 (అక్షరం న్యూస్)

ఖమ్మం : నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన కట్టెకోల నాగార్జున మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి నాగార్జునను శాలువాతో సత్కరించి హృదయపూర్వకంగా అభినందించారు.ఇప్పటివరకు జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అత్యధికంగా 1505 ఓట్ల మెజారిటీ సాధించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో నాగార్జున నిరూపించారని దయాకర్ రెడ్డి ప్రశంసించారు. ఈ ఘన విజయం పాలేరు నియోజకవర్గానికి, ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి గర్వకారణమని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజాసేవలో నాగార్జున ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొడాలి గోవింద్ రావు, మీసా నాగేశ్వరరావు, మీసా ముత్తయ్య, పొట్టపింజర రవి, ఎస్.కె. ఖాజామియా, అహ్మద్, అనంతు కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన..


- కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన ప్రజాప్రతినిధులను కలవనున్న మంత్రి..



ఖమ్మం/స్టాప్ రిపోర్టర్ డిసెంబర్ 16 (అక్షరం న్యూస్)

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం (నేడు) పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలంలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు.ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన ఇటీవల ఎన్నికైన నూతన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కలుస్తారని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికైన ప్రజా ప్రతినిధులు అందరూ సకాలంలో హాజరుకావాలని కోరారు.అదేవిధంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలకు కూడా మంత్రి అందుబాటులో ఉంటారని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు.

## తల్లాడ మండలం లో స్థానిక ఎన్నికలకు సిబ్బందిని సామాగ్రిని తరలించేందుకు బస్సులు ఏర్పాటు చేసిన వైరా రవాణా శాఖ అధికారులు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/తల్లాడ/డిసెంబర్/ 16 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర లో మూడో విడత ఎన్నికలు 17వ తారీకు జరగనున్న స్థానిక ఎన్నికల్లో భాగంగా ఖమ్మం జిల్లా తల్లాడ మండల కేంద్రంలో వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు ఎం. వరప్రసాద్, కనపాక స్పార్టకస్ ఆధ్వర్యంలోఎలక్షన్ సిబ్బందిని సామాగ్రిని తరలించేందుకు బస్సులను ఏర్పాటు చేసి తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ బస్ డ్రైవర్లకు వాళ్లు సూచనలు సలహాలు సూచించారు.ఈకార్యక్రమంలో ఎన్నికల అధికారి కోటయ్య,రవాణా శాఖ సిబ్బంది వెంకటేశ్వర్లు ఆలీ, తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యే కడియంను కలిసిన మండేలగూడెం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబర్ 16:

ఇటీవల గ్రామపంచాయితీ ఎన్నికల్లో మండేలాగూడెం గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన రాజశేఖర్ డ్యాగల స్టేషన్ ఘనపూర్ అభివృద్ధి ప్రదాత మాజీ ఉపముఖ్యమంత్రి, వర్యులు స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నిజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, లింగాల జగదీశ్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోనసి క్రాంతి కుమార్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం హన్మకొండలోని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వగృహంలో కలిసి పుష్పగుచ్చం అందించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈసందర్భంగా నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. గ్రామం అభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు, నాయకులు, గ్రామస్థులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీహార్ కార్మికుల నూతన కార్యవర్గం ఎన్నిక

- కార్మికులంతా ఐక్యత భావం కలిగి ఉండాలి.




మహబూబాబాద్ /కేసముద్రం/డిసెంబర్ 16/అక్షరం న్యూస్:-

తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ కేసముద్రం వివిధ మిల్లులో పనిచేసే బీహార్ కార్మికులను ఐక్యం చేసి నూతన కార్యవర్గాన్ని వేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మిట్ట గడుపుల వెంకన్న, కేసముద్రం పట్టణ అధ్యక్షులు బండి రాజు అధ్యక్షతన జరిగిన సమావేశాన్ని ఉద్దేశిస్తూ శివారపు శ్రీధర్ మాట్లాడుతూ రోజురోజుకు పరిశ్రమల్లో మార్కెట్లో పనిచేసే కార్మికుల హక్కులన్నీ కోల్పోతున్నారని ఈ సందర్భంగా హమాలీ కార్మికులను ఐక్యం చేసే బాధ్యత ఐఎఫ్టిపై ఉండి కార్మికుల హక్కులను కాపాడుకోవడం కోసం బీహార్ కార్మికులను కూడా ఐక్యం చేసి నూతన కార్యవర్గన్ని ఎన్నిక చేయడం ప్రధాన ఉద్దేశం గా లోకల్ కార్మికులు,బీహార్ కార్మికులు కలిసి పనిచేసే విధంగా కార్మికుల హక్కులను కాపాడుకోవడం కోసంతెలంగాణ హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ పని చేస్తుందని ఆయన అన్నారు.డిసెంబర్ 31 తో మార్కెట్లో, పనిచేసే కార్మికుల రేట్లు, అదేవిధంగా పరిశ్రమల్లో పని చేసే కార్మిక రేట్ల కాల పరిమితి ముగుస్తున్నందున నూతన అగ్రిమెంట్ చేసుకోవాల్సిన అవసరం ఉందని ఈ జనరల్ బాడీ లో తెలిపారు లోకల్ బీహార్ కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చాను ఇప్పటికే పరిశ్రమల్లో రేట్లు పెంచాలని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులకు ప్రభు కిరణ్ కు కార్మికుల తరపున డిమాండ్ల నోటీసు ఇవ్వటం జరిగిందని తెలిపారు.త్వరలో మార్కెట్ అధికారులకు కూడా డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు.నూతనం గా ఎన్నుకోబడిన బీహార్ కార్మికుల నూతన కార్యవర్గం అధ్యక్షులు హరిలాల్ యాదవ్, ఉపాధ్యక్షులు చందన్ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సోహన్ యాదవ్, సహాయ కార్యదర్శి జోగేందర్ యాదవ్, కోశాధికారి నీరజ్, కార్యవర్గ సభ్యులుగా మనీష్, శంచల్ కుమార్ యాదవ్, గౌరవ సలహాదారులుగా మెట్టకడుపుల వెంకన్న, బండి రాజులను ఎన్నుకున్నారు.





## ఘనంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు జన్మదిన వేడుకలు



ఖమ్మం /స్టాప్ రిపోర్టర్ వైరా/ డిసెంబర్ 16 (అక్షరం న్యూస్)

వైరా.పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల.రంగారావు జన్మదిన వేడుకలు వైరాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ ఉపాధ్యక్షులు బొర్రా. రాజశేఖర్ మరియు వైరా మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని. జైపాల్ పాల్గొని జన్మదిన కేకును కట్ చేసి కట్ల రంగారావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. కట్ల రంగారావు పార్టీ సిద్ధాంతాల కోసం పరితపించే వ్యక్తి అని ఎన్ని వడిదడుగులు ఎదురైనా నిబద్ధతతో పార్టీని మరియు అతని నమ్ముకున్న కార్యకర్తల కోసం పరితపించే వ్యక్తి అని కొనియాడారు. కట్ల రంగారావు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు లభించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బీడీకే. రత్నం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల నాగరాజు, రేచర్ల నాగేశ్వరరావు, ఎస్ డి. అన్వర్ పాషా,గుత్తికొండ వీరబాబు, గుడిమల్ల రత్తయ్య, రేచర్ల సత్యం, మోహన్ రెడ్డి, అమర్లపూడి నవీన్, అబ్బూరి .కాంతయ్య, రేచర్ల ప్రభాకర్, రాచ బండి రామకృష్ణ, బండారు తిరుపతిరావు, సుగ్గల శ్రీను, మట్టపల్లి.సైదులు, కొమ్మూరి శ్రీను, రేచర్ల విశ్వనాథం, రేచర్ల చిన్ని, కట్ల శ్రీకాంత్, బండ్ల కృష్ణ, సుధాకర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## శబరి యాత్రకు బయలుదేరిన స్వాములు.



మహబూబాబాద్/కేసముద్రం/డిసెంబర్ 16/అక్షరం న్యూస్:-

మండలంలోని నారాయణపురం గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో తరాల సంపత్ గురు స్వామి దివ్య హస్తములచే ఇరుముడి ధరించి మండలకాలం కఠిన నియమ నిష్ఠలతో దీక్ష పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు శబరి యాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మండల కాలం దీక్ష తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని అందరూ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో గురు స్వాములు కక్కెర్ల ఐలయ్య, తాడూరి ఉమేష్ శర్మ, అయ్యప్ప దీక్ష దారులు రూపిరెడ్డి రాకేష్ రెడ్డి, గుగులోత్ సుమన్, తాళ్ల ప్రణయ్ రెడ్డి, వరిపెల్లి ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## వేకువజామునే ప్రజలను కలిసిన

# రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాగూర్





- **సమస్యలను తెలుసుకొని భవిష్యత్తుపై ప్రజలకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే...**

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: రామగుండం కార్పొరేషన్ పరిధి గోదావరిఖని పట్టణం లోని పలు డివిజన్లలో మంగళవారం తెల్లవారుజామునే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పర్యటించారు. బైక్ పై వెళ్లి ప్రజలను కలిసి భవిష్యత్తుపై భరోసా కల్పించారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్దేశించిన ప్రజా పాలన నేపథ్యంలో ఇంటింటికి, గడపగడపకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ప్రజల వద్దకు వెళ్లి వారు చెప్పే సమస్యలను సవినయంగా ఉంటూ పరిష్కరించే దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పట్టణంలోని సిక్కుల వాడా, లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్ పరిసర ప్రాంతాలలో బైక్ పై తిరుగుతూ ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ... మీ కుటుంబంలో ఒకడిగా ఉండే తనకు ఎప్పటికప్పుడు సమస్యలు వివరించాలని సూచించారు. అనంతరం వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామని పేర్కొన్నారు. ప్రధానంగా పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. ఇల్లు లేని వారికి ఇంటి సదుపాయాన్ని కల్పించడంతోపాటు ఆయా ప్రాంతాలలో డ్రైనేజీ, రోడ్లు, స్ట్రీట్ లైట్స్, మంచినీటికి సరఫరాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామన్నారు. అభివృద్ధి దిశగా వెళ్లే తనకు అడ్డంకులు ఎన్ని ఎదురైనా ఎదుర్కొని ప్రజా శ్రేయస్సు ధ్యేయమని పేర్కొన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. తాత్కాలికంగా జరిగే కొన్ని ఇబ్బందులకు భవిష్యత్తులో శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. డివిజన్ స్థాయిలో ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కరిస్తున్నామన్నారు. అయితే ఇందుకోసం కోట్లాది రూపాయల నిధులను కూడా సమీకరించామని అన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుచరులు ఉన్నారు.



# బీహార్ లో జరిగే ఐ ఎఫ్ టి యు జాతీయ జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి!

- **ఐ కృష్ణ రాష్ట్ర అధ్యక్షులు**

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 16పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఈనెల 20, 21న

(కేహల్గాం.ఎన్ టీ పీ సీ) బీహార్లో జరిగే ఐ ఎఫ్ టీ యు జాతీయ జనరల్ కౌన్సిల్‌ను. జయప్రదం చేయాలని కోరుతూ ఐ ఎఫ్ టీ యు పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ముఖ్యుల సమావేశం గోదావరిఖని గాంధీ నగర్ లోని ఐ ఎఫ్ టీ యు ఆఫీసు లో జరిగింది. ఈ సమావేశంలో లిఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణలి మాట్లాడుతూ ఐ ఎఫ్ టి యు. దేశంలో కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం నిర్విరామంగా కృషి చేస్తూ, భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందించుకోవడం కోసంజాతీయస్థాయి జనరల్ కౌన్సిల్ సమావేశాలను నిర్వహించుకుంటుందని వారు తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్మికులకు మరణ శాసనం విధించిందన్నారు.ఎన్నికల్లో నరేంద్ర మోడీ, అమిష్యాలు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించారని ఉపాధి భద్రత, ఏటా రెండు కోట్ల కొలువులు , బేటి బచావో బేటి పడావో లాంటి మాటలు నీళ్ల మూటగా మారిందన్నారు.గత ఐదు సంవత్సరాల నుండి కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను అమలు చేయడానికి మోడీ ప్రభుత్వం శథ విధాల ప్రయత్నించిన కార్మిక ప్రతిఘటనతో తాత్కాలికంగా వెనక్కి తగ్గిందన్నారు నేడు కార్పొరేట్ అధిపతుల ఒత్తిడితో, కార్మిక వ్యతిరేక విధానాలు మోడీ ప్రభుత్వం అమలు చేస్తూ దేశ సంపదను పెట్టుబడిదారులకు అప్పజెప్పే కుట్ర



చేస్తోందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని విధానం మోడీ సర్కార్ తీసుకురావడం దుర్మార్గమని విమర్శించారు ప్రభుత్వ రంగ సంస్థలను బహిరంగంగా వేలం వేస్తోందని నిత్యవసర సరుకుల ధరలను పెంచి, ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తూ,ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బ తీస్తున్నారని వారు తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిన నరేంద్ర మోడీ, అమిత్యాషాలు శ్రమజీవుల మధ్య మత వైషామ్యాలు , వివాదాలను తీవ్రం చేస్తోందని వారు తెలిపారు. ప్రజాస్వామిక హక్కులను పాతర వేసి, జీవించే హక్కును నరేంద్ర మోడీ ప్రభుత్వం హరిస్తుందని వారు అన్నారు. మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తుందని బారత రాజ్యాంగంలోపొందుపరిచిన హక్కులను ప్రజలకు అందకుండా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు వర్ధమాన భారతావనిలోకార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, కార్యాచరణ రూపొందించుకోవడం కోసం నిర్వహిస్తున్న ఐ ఎఫ్ టీ యు జాతీయ జనరల్ కౌన్సిల్ దోహదపడుతుందని ఈ యొక్క జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయవలసిందిగా కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశంలో ఐ ఎఫ్ టీ యు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, ప్రధాన కార్యదర్శి బి అశోక్, జిల్లా నాయకులు ఐ రాజేశం, జీ మల్లేశం, ఎం దుర్గయ్య, ఎడ్ల రవికుమార్.తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్.జి-1లో సింగరేణి ప్రధాన భద్రతాధికారి పర్యటన

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి ప్రధాన భద్రతాధికారి పి. బాలరాజు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా మంగళవారం రామగుండం ప్రాంతం%-%1లో పర్యటించారు. ఈ సందర్భంగా రామగుండం ప్రాంతం%-%1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ముందుగా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ శాలువా కప్పి మొక్కను అందజేసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం భద్రత మరియు ఆస్తుల పరిరక్షణ కార్యాలయంలో ప్రాంతీయ భద్రతాధికారి వీరారెడ్డి, భద్రతా సిబ్బంది బొకే అందించి శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రధాన భద్రతాధికారి భద్రతా సిబ్బంది పనితీరు, విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రామగుండం ప్రాంతం%-%1లోని ఓపెన్‌కాస్ట్ గని%-%5 ప్రవేశ తనిఖీ కేంద్రాలను పరిశీలించారు. బొగ్గు రవాణాకు సంబంధించిన లారీల తనిఖీ మరియు నిష్క్రమణ విధానాన్ని ప్రాంతీయ భద్రతాధికారి వివరించారు. అనంతరం కేంద్ర స్క్రాప్ యార్డును కూడా తనిఖీ చేశారు.



భద్రతా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడిన ప్రధాన భద్రతాధికారి, సంస్థ భద్రతా వ్యవస్థలో భద్రతా సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, అప్రమత్తత, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. భద్రతా నిబంధనలను కఠినంగా పాటిస్తూ, సంస్థ ఆస్తులు మరియు సిబ్బంది రక్షణే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. అలాగే సిబ్బంది సంక్షేమానికి యాజమాన్యం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని భరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్‌కు ప్రత్యేక అధికారి చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పర్సనల్ అధికారి హనుమంతరావు, ప్రాంతీయ భద్రతాధికారి వీరారెడ్డి, జూనియర్ తనిఖీ అధికారులు చంద శ్రీనివాస్, మహమ్మద్ అక్బర్ అలీతో పాటు సింగరేణి భద్రతా సిబ్బంది, ప్రైవేట్ భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి సిఎండిగా డి కృష్ణ భాస్కర్ బాధ్యతలు స్వీకరణ





జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సీఎండీగా (ఎఫ్ఏసీ) డి. కృష్ణ భాస్కర్ మంగళవారం సాయంత్రం సింగరేణి భవన్‌లో బాధ్యతలు స్వీకరించారు. సంస్థ ప్రస్తుత సీఎండీ ఎన్. బలరామ్ ఏడు సంవత్సరాల డిప్యూటేషన్ అనంతరం మాతృ విభాగానికి తిరిగి వెళ్తున్న నేపథ్యంలో, కృష్ణ భాస్కర్‌ను సీఎండీ (ఎఫ్ఏసీ)గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా కృష్ణ భాస్కర్, ఛైర్మన్ ఎన్. బలరామ్ నుంచి బాధ్యతలను స్వీకరించారు. సింగరేణి డైరెక్టర్లు, జీఎంలు ఆయనకు స్వాగతం పలికారు.డి. కృష్ణ భాస్కర్ 2012 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి. ప్రస్తుతం తెలంగాణ ట్రాన్స్ కో సీఎండీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేక కార్యదర్శిగా కూడా విధులు నిర్వర్తిస్తున్నారు.ఇంతకుముందు ఆయన రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలకు కలెక్టర్‌గా పనిచేశారు. అలాగే తెలంగాణ ఇండస్ట్రీస్ శాఖ డైరెక్టర్‌గా, రాష్ట్ర ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ ప్రత్యేక కార్యదర్శిగా సేవలందించారు.

## ఆర్.జి-త్రీ, ఎ.పి.ఎ.ఏరియాలో చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పర్యటన

- **సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన జిఎంలు**



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 16 అక్షరం న్యూస్:

సింగరేణి సంస్థ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పి.బాలరాజు, మంగళ వారం రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో పర్యటించారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన మొదటిసారి ఏరియా పర్యటనకు విచ్చేసిన సందర్భముగా రామగుండం-3, ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లను మర్యాద పూర్వకంగా కలిశారు.వారిని జియంలు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.తదుపరి సెక్యూరిటీ కార్యాలయం లో ఏరియా సెక్యూరిటీ సిబ్బందినీ పరిచయం చేసుకోవడం జరిగింది. చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ భద్రతా సిబ్బంది పనితీరు, విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యలు, సౌకర్యాలు తదితర అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి పలు సెక్యూరిటీ చెక్ పోస్టులను తనిఖీ చేశారు.భద్రతా సిబ్బందిని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ సంస్థ భద్రతా వ్యవస్థలో సెక్యూరిటీ గార్డుల పాత్ర అత్యంత కీలకమని, విధి నిర్వహణలో క్రమశిక్షణ, అప్రమత్తత, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, సంస్థ ఆస్తులు, సిబ్బంది రక్షణే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య, ఎస్వోటూజియం లు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ఐఇడి డిజియం బి.టి. మురళి కృష్ణ, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బిరుద్దీన్, సీనియర్ ఇన్స్పెక్టర్ పోగుల స్వామి, జేమేదార్ కె.సదయ్య, ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నేత



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 16 అక్షరం న్యూస్:

ంా వ ు గి రి మండలం సెంటనరీ కాలనీకి చెందిన మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు, మాజీ బిజెపి మండల అధ్యక్షుడు ములుమూరి శ్రీనివాస్, కన్యకా పరమేశ్వరి దేవాలయం అధ్యక్షుడు దో%శీ%తుల సురేష్ మంగళవారం మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు ని హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించినారు. అనంతరం మంథని నియోజకవర్గం లోని గతంలో రాజస్థాన్ మాజీ రాజ్యసభ సభ్యుడు అట్కిన్సన్ ఎంపీ లాడ్స్ నుండి రామగిరి కిల అభివృద్ధికి మంజూరు చేసిన విషయం గుర్తు చేస్తూ అదే విధంగా విద్యాసాగర్ రావు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఇచ్చంపల్లి ప్రాజెక్టు కోసం పాదయాత్ర నిర్వహించిన వారిలో పాదయాత్ర కోసం అప్పటి జిల్లా అధ్యక్షుడు కాసిపేట లింగయ్య తో పాదయాత్ర విజయవంతం కోసం అహర్నిశలు పార్టీ కోసం కష్టపడడం జరిగిందని విద్యాసాగర్ రావు కూడా గుర్తు చేసుకున్నారు. అనంతరం స్థానిక సమస్యల గురించి వివరించారు.

# పూర్వ ప్రాథమిక విద్యతో పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 63 పూర్వ ప్రాథమిక పాఠశాలలో 720 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు
- పాఠశాలల పట్ల తల్లిదండ్రులు విశ్వాసం పెంపొందించాలి
- విద్యార్థులకు ఏకరూప దుస్తులు, లెర్నింగ్ మెటీరియల్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్-16 అక్షరం న్యూస్

పూర్వ ప్రాథమిక విద్యతో పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది పడుతుందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.మంగళవారం పెద్దపల్లి లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పూర్వ ప్రాథమిక పాఠశాలలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పిల్లలకు ఏకరూప దుస్తులు, లెర్నింగ్ మెటీరియల్, ఆట వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పిల్లలకు బలమైన పునాది అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం పూర్వ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేసిందని, ఇక్కడ చదువుతున్న పిల్లలకు యూనిఫామ్, లెర్నింగ్ మెటీరియల్, ఆట వస్తువులు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజు క్రమము తప్పకుండా పాఠశాలలకు పంపించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పూర్వ ప్రాథమిక విద్య పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని, ఈ దశలో అందించే విద్య ఆటలు అభ్యాస సామాగ్రి పిల్లల సర్వతో ముఖ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 58 పూర్వ ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వం మంజూరు చేసిందని, వీటికి అదనంగా మరో 5 పీఎం శ్రీ పూర్వ ప్రాథమిక పాఠశాలలు పనిచేస్తున్నాయని, జిల్లాలు మొత్తం పూర్వ ప్రాథమిక పాఠశాలలో 720 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని కలెక్టర్ వెల్లడించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించడమే కాకుండా పాఠశాలల పట్ల తల్లిదండ్రులు విశ్వాసం పెంపొందించేలా ప్రభుత్వం పని చేస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ ఇబ్బందులకు గురి చేస్తుంది..




పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్ 16 అక్షరం న్యూస్‌బీ

మాజీ కౌన్సిలర్ గాదె మాధవి మా కుటుంబాన్ని మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తుంది. మాకు ఏమి జరిగిన దానికి ఆమె పూర్తి బాధ్యత వహించాలని గాదె విజయ, వెంకటకృష్ణ రెడ్డిలు ఆరోపించారు. మంగళవారం ప్రెస్ క్లబ్ లో వీరు మాట్లాడుతూ మాకు వారసత్వంగా వచ్చిన భూమిని, మాకు తెలియకుండానే ఇతరులకు విక్రాయించడంతో పాటు 18 మందితో కేసులు పెట్టించ్చిందని వాపోయారు. సర్వే నెంబర్ 225, సర్వే నెంబర్ 36 సంబందించిన భూములు కోర్టు కేసులో ఉన్నాయని, ఆ భూములకు సంబందించి ఎవరు లావాదేవీలు జరుపవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. గతంలో కౌన్సిలర్ గా ఉన్న సమయంలో అధికార బలంతో పలు మార్లు కేసులు పెట్టించి, ఇబ్బందులకు గురి చేశారు. ఇప్పుడు అధికారంలో లేకపోయిన మమ్మల్ని ఎవరు ఏం చేయలేరంటూ వేదిస్తున్నారు. పలుకుబడి ఉందనే నెపంతో భయభ్రాంతులకు గురి చేస్తుందన్నారు. ఒకే సర్వే నంబర్ గల భూమిని, వివిధ వ్యక్తులకు అమ్మి అందరిని మోసం చేస్తుందన్నారు.

# 100 సంవత్సరాల స్మశాన వాటిక భూమిని కబ్జా కు పాల్పడుతున్న బోట్ల వెంకటస్వామి పై చర్యలు తీసుకోవాలి

- బిజెపి మాజీ కౌన్సిలర్ బోల్గం నాగరాజు గౌడ్




రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ డిసెంబర్ 16 (అక్షరం న్యూస్): సిరిసిల్ల పట్టణం పదవ అవార్డు చిన్న బోనాల లోని భూపతి నగర్ లో గత వంద వందయాభై సంవత్సరముల నుండి భూపతి నగర్ వాసులు వాడుకుంటున్న స్మశాన వాటిక భూమిని బోట్ల వెంకటస్వామి వ్యాపారవేత్త అక్రమంగా భూకబ్జాకు పాల్పడుతున్నాడని చిన్న బోనాల పదవ అవార్డు బిజెపి మాజీ కౌన్సిలర్ బోల్గం నాగరాజుగౌడ్ ఆరోపించారు. ఈ సందర్భంగా నాగరాజుగౌడ్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరముల క్రితం బోట్ల వెంకటస్వామి స్మశాన వాటిక భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నించగా అప్పుడు ధర్నా చేసి ఉన్నతాధికారులు ఫిర్యాదు చేశామని అన్నారు. సంబంధిత ఉన్నత అధికారులు విచారణ చేపట్టి స్మశాన వాటికకు కేటాయించారని అన్నారు. మళ్లీ ఈరోజు భూపతి నగర్ లోని స్మశాన వాటిక భూమిని బొట్ల వెంకటస్వామి అక్రమంగా ట్రాక్టర్ తో దున్ని కబ్జా చేయాలని ప్రయత్నించగా భూపతి నగర్ వాసులతో అడ్డుకున్నామని అన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు విచారణ చేపట్టి అట్టి భూమిని భూపతి నగర్ వాసులకు స్మశాన వాటికకు కేటాయించి భూ కబ్జాదారు బొట్ల వెంకటస్వామి పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# హెచ్ పి వి వాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ
- పెద్దపల్లిలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌పై వైద్య సిబ్బందికి శిక్షణ



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 16 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లి జిల్లాలో స్త్రీలలో గర్భాశయ క్యాన్సర్ నివారణకు కీలకమైన హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (%న్యూఎ%) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో భాగంగా జిల్లాలోని వైద్య అధికారులు, ఎంఎల్‌హెచ్‌పీలు, సూపర్వైజర్‌లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ తెలిపారు.పెద్దపల్లి జిల్లా సమగ్ర జిల్లా అధికారుల కార్యాలయ సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో మంగళవారం జిల్లాలోని వైద్య అధికారులకు, ఎంఎల్‌హెచ్‌పీలు, సూపర్వైజర్‌లకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌పై విస్తృత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో డాక్టర్ వి. వాణిశ్రీ మాట్లాడుతూ, స్త్రీలలో హ్యూమన్ పాపిల్లోమా వైరస్ కారణంగా గర్భాశయ క్యాన్సర్ ఎక్కువగా వస్తుందని, దాని నివారణకు 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా సర్వైకల్ క్యాన్సర్‌ను సమర్థవంతంగా నివారించవచ్చని స్పష్టం చేశారు.ఈ శిక్షణలో వ్యాక్సిన్ నిర్వహణ విధానం, డ్యూ లిస్ట్ ఆధారంగా 14 ఏళ్ల బాలికలను మొబిలైజ్ చేయడం, సరైన డోస్ మరియు సైట్‌లో టీకా వేయడం, ఈ-విన్ వెబ్‌సైట్‌లో వివరాలను నమోదు చేసే విధానం వంటి అంశాలపై అవగాహన కల్పించామని తెలిపారు.అనంతరం డిసెంబర్ 18 నుంచి 31 వరకు నిర్వహించనున్న లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపైన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆశ కార్యకర్తలు గృహ సందర్శనల ద్వారా స్పర్శ లేని మచ్చలు ఉన్న అనుమానితులను గుర్తిస్తారని, సంబంధిత వైద్య అధికారులు లెప్రసీ నిర్ధారణ చేసి బాధితులకు ఉచితంగా మందులు అందిస్తారని తెలిపారు. స్క్రీనింగ్ సమయంలో ప్రజలు ఆశలకు పూర్తి సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి (ఇమ్యూనైజేషన్) డాక్టర్ బి. కిరణ్ కుమార్, ప్రోగ్రాం అధికారి (లెప్రసీ) డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీ రాములు, వైద్య అధికారులు, ఎంఎల్‌హెచ్‌పీలు, సూపర్వైజర్‌లు, వ్యాధి నిరోధక టీకాల సిబ్బంది, డిప్యూటీ పారా మెడికల్ అధికారులు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో మూడవదశ

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

- కరీంనగర్ సీపీ గౌష్ ఆలం



కరీంనగర్/డిసెంబర్ 16/హుజురాబాద్ /అక్షర న్యూస్:

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరగనున్న మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ (సీపీ) శ్రీ గౌష్ ఆలం తెలిపారు. ఎన్నికల్లో పాల్గొనే సిబ్బందితో సమీక్షా సమావేశం అనంతరం, ఆయన ఎన్నికల బందోబస్తు ప్రణాళిక వివరాలను వెల్లడించారు.

### ఎన్నికల వివరాలు

మూడవదశ మండలాలు (5):కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని వీణవంక , ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్ మరియు వి. సైదాపూర్ ఐదు మండలాల పరిధి. గ్రామ పంచాయతీలు: 111మొత్తం పోలింగ్ కేంద్రాలు: 1034ముఖ్య భద్రతాంశాలులి: ప్రతీ మండలానికి ఒక ఏసీపీ అధికారిని కేటాయించామని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, ఎక్కువ పోలింగ్ కేంద్రాలు గల మండలాలలో ఇద్దరు ఏసీపీ లను సైతం కేటాయించామని తెలిపారు. సున్నిత/సమస్యాత్మక కేంద్రాలులి: గత సంఘటనల ఆధారంగా గుర్తించిన సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించడంతో పాటు, వెబ్ కాస్టింగ్ లేదా మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేస్తున్నారు.బలగాల మోహరింపులి: ప్రతి పోలింగ్ స్టేషన్‌లో స్టాటిక్ పోలీసు పార్టీ, మరియు ప్రతి మార్గంలో (రూట్) రూట్ మొబైల్ పార్టీ ఉండేలా ప్రణాళిక రూపొందించారు.స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లి: ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, వారి అధీనంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌ను కేటాయించారు. ఈ ఫోర్స్‌లో స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు పూర్తి స్థాయి రైట్ గేర్‌తో సిద్ధంగా ఉంటారు.పోలింగ్ కేంద్రం నిబంధనలులి: పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల వరకు ప్రచారం, పార్టీ చిహ్నాలు, గుంపుల గుమికూడింపులు పూర్తిగా నిషేధం. పోలింగ్ స్టేషన్‌లో మొబైల్ ఫోన్లు మరియు ప్రచార సామగ్రి అనుమతించబడవని పేర్కొన్నారు.

### పోలీస్ సిబ్బంది కేటాయింపు:

మొదటి విడత ఎన్నికల బందోబస్తు కోసం దాదాపు 877 మంది పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు. ఇందులో 06 ఏసీపీలు, 20 ఇన్స్పెక్టర్లు, 39 ఎస్సైలు, 40 ఏఎస్సై/ హెడ్ కానిస్టేబుల్స్, 460 కానిస్టేబుళ్ళు, 35 స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు, 178హోంగార్డ్స్ తో 100 మంది బెటాలియన్ స్పెషల్ పోలీసులతో పాటుగా అదనంగా ఈ విడతలో ఎన్.సీ.సీ. సభ్యులను కూడా వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు.



### కమ్యూనికేషన్ నిఘా:

సమాచారం వేగంగా చేరవేసేందుకు 5 మండలాల్లో అదనంగా రిపీటర్, బేస్ సెట్లను ఏర్పాటు చేసి, వైర్ లెస్ కమ్యూనికేషన్‌ను పూర్తి సంసిద్ధంగా ఉంచారు. పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లను రిసీవింగ్ సెంటర్లకు తరలించే ప్రక్రియ కట్టుదిట్టమైన భద్రతల మధ్య, పోలీసుల నిరంతర నిఘాలో జరుగుతుందని సీపీ వివరించారు.

### నిషేధాజ్ఞలు:

శాంతిభద్రతల పరిరక్షణ కోసం భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (%దీచీూా%) లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

### విజయోత్సవ ర్యాలీలపై నిషేధం:

ఎన్నికల అనంతరం అదేరోజు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని సీపీ స్పష్టం చేశారు.సీపీ గౌస్ ఆలం ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సిపి వెంట హుజురాబాద్ ఎసిపి ఎం మాధవి, జమ్మికుంట రూరల్ పట్టణ,హుజరాబాద్ రూరల్ పట్టణ సిఐలు ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర బాక్సింగ్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/ డిసెంబర్ 16/అక్షరం న్యూస్ :

ఈనెల 19వ తేదీ నుంచి 21వ తేదీ వరకు హైదరాబాద్ లోని షేక్ పేట్ మున్సిపల్ స్టేడియంలో జరగనున్న రాష్ట్ర సీనియర్స్ పురుషుల, మహిళల పోటీలకు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సీనియర్స్ పురుషుల, మహిళల బాక్సింగ్ టీమ్ లను ఎంపిక చేయడం జరిగిందని జిల్లా బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్, న్యాయవాది యెర్రా కామేష్ తెలిపారు. మంగళవారం జిల్లా బాక్సింగ్ కార్యాలయంలో కామేష్ మాట్లాడుతూ తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో సీనియర్ పురుషులు, మహిళల విభాగాల్లో పోటీలు నిర్వహించి రాష్ట్ర జట్టు ఎంపిక చేయడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి బోడా జాన్, ఆర్విన్ వసుమూర్తి, యెర్రా ధనుంజయ్ లను,ఖమ్మం జిల్లా నుండి పోట్లపువ్వు.హరిప్రియలను ఎంపిక చేయడం జరిగిందని, రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన వారిని ఈనెల 30వ తేదీ నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు బాక్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ లోని నోయిడా లో జరుగు 9వ ఎలైట్ జాతీయ పురుషుల, మహిళల పోటీలకు తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ వారు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో కోచ్ ఎస్.కే.అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి కి వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ముక్కోటి కి ఆహ్వానించిన భద్రాచలం ఆలయ ఈవో



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్ 16/ అక్షరం లీగల్ న్యూస్: ఈనెల 29, 30 తేదీల్లో భద్రాచలంలో జరగనున్న ముక్కోటి ఏకాదశి మహోత్సవాలకు ప్రత్యేక అతిథిగా హాజరుకావాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్‌కు మంగళవారం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కార్యనిర్వాహక అధికారి దామోదర్ రావు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం జిల్లా కోర్టులోని ప్రధాన న్యాయమూర్తి చాంబర్‌లో ఆలయ ఈఓ దామోదర్ రావు, న్యాయమూర్తి పాటిల్ వసంత్‌ను సన్మానించారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ఆలయంలో చేపడుతున్న ఏర్పాట్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలం ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. భక్తులకు తాగునీరు, వసతి, వైద్య సేవలు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణతో పాటు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు కల్పించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల సమన్వయంతో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను భక్తులు మెచ్చేలా ఘనంగా నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు.

## కార్మికులు అనుభవించే ప్రతిహక్కు ఏఐటీయూసీ పోరాట ఫలితమే

- అసంఘటిత కార్మికులకు అండ సిపిఐనే
- హక్కుల సాధన, పరిరక్షణకు ఎర్రజెండా అభ్యర్థులను గెలిపించండి
- ఎమ్మెల్యే : కూనంనేని



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్ 16/ అక్షరం న్యూస్: సంఘటిత, అసంఘటిత కార్మికులకు అండగా నిలబడి వారి హక్కులను పరిరక్షిస్తూ, నూతన హక్కులను సాధించిపెడుతుంది ఎర్ర జెండానేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో మంగళవారం జరిగిన కొత్తగూడెం డివిజన్ హమాలీ కార్మికుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. కార్మికులు అనుభవిస్తున్న ప్రతి హక్కు, సౌకర్యం వెనుక ఏఐటీయూసీ, సిపిఐ పోరాటం ఉందని, పోరాటాలు సాగిస్తేనే హక్కులు ఏర్పడతాయని అన్నారు. హక్కుల సాధనకు, పరిరక్షణకు ఎర్ర జెండాపై పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గరీబ్ పేట, హేమచంద్రాపురం తదితర పంచాయతీల్లో హమాలీ కార్మికులు పెద్ద సంఖ్యలో ఉన్నారని, విజ్ఞతతో అలోచించి ప్రజలు, కార్మికులకు పోరాడి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి తదితరులు పాల్గొన్నారు. సమావేశం సందర్భంగా రామాంజనేయ కాలనీ సర్పంచి, 12మంది వార్డు సభ్యులు కూనంనేనిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలలతో సత్కరించారు.

## శిల్పాశెట్టి బాస్టియన్ రెస్టారెంట్‌పై కేసు

బాలీవుడ్ నటి శిల్పా శెట్టికి చెందిన ప్రముఖ రెస్టారెంట్ 'బాస్టియన్' బెంగళూరులో మరో వివాదంలో చిక్కుకుంది. అనుమతించిన సమ యం కంటే ఎక్కువసేపు కార్యకలా పాలు నిర్వహించడంతో పాటు, అర్ధరాత్రి పార్టీలకు అనుమతించి నిబంధనలు ఉల్లంఘిం చినందుకు గాను బెంగళూరు పోలీసులు ఈ రెస్టారెంట్‌పై కేసు నమోదు చేశారు. సెయింట్ మార్క్స్ రోడ్‌లో ఉన్న 'బాస్టియన్' రెస్టారెంట్ డిసెంబర్ 11న రాత్రి 1.30 గంటల వరకు కార్యకలాపాలు కొనసాగించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఇది పోలీసులు ఇచ్చిన సమయానికంటే ఎక్కువ సేపు నిర్వహించినట్లు సమాచారం. దీంతో కర్ణాటక పోలీస్ చట్టంలోని సెక్షన్ 103 కింద సుమోటో ఫిర్యాదుల ఆధారంగా కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. నిబంధనలు ఉల్లంఘించినందుకు మేనేజర్‌లు, ఇతర సిబ్బందిపై కేసులు నమోదు అయ్యాయి. 'బాస్టియన్'తో పాటు, రెసిడెన్సీ రోడ్‌లో ఉన్న 'సౌర్ బెర్రీ పబ్' పై కూడా కేసు నమోదు చేశారు. ఈ దర్యాప్తులో భాగంగా పబ్ సిబ్బందితో సహా ఎనిమిది మంది వాంగ్మూలాలను పోలీసులు రికార్డు చేశారు.

## అర్జున రణతుంగపై అవినీతి ఆరోపణలు

23 కోట్ల స్కామ్‌లో అరెస్ట్ దిశగా అడుగులు

క్రికెట్ ప్రపంచంలో శ్రీలంక పేరు చెప్పగానే ఠక్కున గుర్తొచ్చే పేరు అర్జున రణతుంగ. 1996లో జట్టును విశ్వవిజేతగా నిలిపి చరిత్ర సృష్టించిన గొప్ప నాయకుడు అతను. ఆస్ట్రేలియా గర్వాన్ని అణచివేసి లంక జెండా ఎగురవేసిన ఆ కెప్టెన్ అంటే ఇప్పటికీ అక్కడ దేవుడితో సమానం. కానీ, కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు కదా. ఒకప్పుడు దేశం గర్వించే హీరోగా వెలుగొందిన రణతుంగ, ఇప్పుడు అదే దేశంలో జైలు ఊచలు లెక్కపెట్టే పరిస్థితికి వచ్చాడు. కోట్లాది రూపాయల అవినీతి ఆరోపణలు ఆయన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

# చివరి దఫా పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిలి
- జమ్మికుంట, ఇల్లందకుంట, హుజురాబాద్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన



కరీంనగర్/హుజురాబాద్/డిసెంబర్ 16/అక్షరం న్యూస్:

మూడవ(చివరి)విడతలో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా కరీంనగర్ జిల్లాలో 17న చివరి విడత పోలింగ్ జరగనుంది. జమ్మికుంట, ఇల్లందకుంట, హుజురాబాద్, వీణవంక, వి.సైదాపూర్ మండలాల్లోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు పోలింగ్ జరగనున్నాయి. హుజురాబాద్ మండలానికి సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, జమ్మికుంట మండలానికి సంబంధించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, ఇల్లందకుంట మండలానికి సంబంధించి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ఫంక్షన్ హాల్ లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు జిల్లాకేంద్రానికి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. చివరి దశ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ రమేష్ బాబు, ఎలక్షన్ సిబ్బంది ఉన్నారు.



# చరిత్ర సృష్టించిన కామెరూన్ గ్రీన్!

- అత్యధిక ధర పలికిన ఆటగాడిగా రికార్డ్
- రూ.25.20 కోట్ల రికార్డ్ ధరకు కొనుగోలు
- గ్రీన్‌ను సొంతం చేసుకున్న కోల్‌కతా నైట్‌రైడర్స్
- సర్ఫరాజ్ ఖాన్, పృథ్వీ షాకు తపని నిరాశ
- లియామ్ లివింగ్‌స్టోన్ కు అదే పరిస్థితి
- వేలంలో అమ్ముడుపోని ప్రముఖ ఆటగాళ్ళు
- ఘనగా ఐపీఎల్ 2026 మినీ వేలం ప్రారంభం



ఐపీఎల్ 2026 మినీ వేలంలో అందరూ ఊహించినట్లుగానే ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్ రూ.25.20 కోట్ల రికార్డ్ ధర పలికాడు. అబుదాబి వేదికగా మంగళవారం జరిగిన ఈ మినీ వేలంలో కామెరూన్ గ్రీన్‌ను కోల్‌కతా నైట్‌రైడర్స్ ఈ భారీ ధరకు కొనుగోలు చేసింది. రూ.2 కోట్ల కనీస ధరతో వేలంలోకి వచ్చిన ఈ ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కోసం కేకేఆర్, చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ తీవ్రంగా పోటీ పడ్డాయి. రాజస్థాన్ రాయల్స్ మధ్యలోనే తప్పుకోగా.. సీఎస్‌కే, కేకేఆర్ నువ్వా-నేనా అన్నట్లు బిడ్ వేసాయి. చివరకు సీఎస్‌కే ఈ బిడ్ వార్ నుంచి తప్పుకోవడంతో కామెరూన్ గ్రీన్ కేకేఆర్ సొంతమయ్యాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన విదేశీ ఆటగాడిగా కామెరూన్ గ్రీన్ నిలిచాడు. ఈ క్రమంలో అతను మిచెల్ స్టార్క్ రికార్డ్‌ను అధిగమించాడు. ఐపీఎల్ 2024 మినీవేలంలో స్టార్క్‌ను కేకేఆర్ రూ.24.75 కోట్లకు కొనుగోలు చేసింది. సీఎస్‌కే వెనుకడుగు వేయడంతో ఐపీఎల్ ఆల్‌టైమ్ అత్యధికర ధర రిషభ్ పంత్(రూ.27 కోట్లు)రికార్డ్ చెక్కుచెదరకుండా ఉంది. వేలంలో రూ. 25.20 కోట్లు పలికినా కామెరూన్ గ్రీన్‌కు రూ.18 కోట్లు మాత్రమే దక్కనున్నాయి. మిగతా రూ.7.20 కోట్ల బీసీసీఐ ఖాతాలో చేరుతాయి. విదేశీ ఆటగాడికి ఎవరికైనా గరిష్టంగా రూ. 18 కోట్లు మాత్రమే దక్కేలా బీసీసీఐ కొత్త రూల్ తీసుకొచ్చింది. మెగా వేలంలో గరిష్టంగా రిటెన్షన్ విలువను మాత్రమే అందజేయాలని నిర్ణయించింది. వేలంలో అంతకంటే ఎక్కువ వచ్చినా మిగిలిన మొత్తం బీసీసీఐకి వెళ్లేలా రూల్ తీసుకొచ్చింది. కొందరు విదేశీ ఆటగాళ్లు తెలివిగా మినీ వేలం బరిలో నిలిచి భారత ఆటగాళ్ల కంటే ఎక్కువ ధరను సొంతం చేసుకోవడంపై విమర్శలు రావడంతో ఈ నిర్ణయం తీసుకుంది. జేక్ ఫ్రెజర్ మెక్‌గర్క్‌తో వేలం ప్రారంభం కాగా అతన్ని కొనుగోలు చేసేందుకు ఫ్రాంచైజీలు ఆసక్తి చూపించలేదు. డేవిడ్ మిల్లర్‌ను రూ. 2 కోట్ల కనీస ధరకు ఢిల్లీ క్యాపిటల్స్ సొంతం చేసుకుంది. రూ.75 లక్షల కనీస ధరతో వేలంలోకి వచ్చి పృథ్వీ షాకు మరోసారి నిరాశే ఎదురైంది. ఒక్క ఫ్రాంచైజీ కూడా అతన్ని తీసుకునేందుకు ఆసక్తి చూపించలేదు. రూ.2 కోట్ల బేస్ ప్రైజ్ కలిగిన డెవాన్ కాన్వే కూడా అన్‌సోల్డ్‌గా నిలిచాడు. ఫ్రాంచైజీల కోరిక మేరకు ఈ ఆటగాళ్లను మళ్లీ వేలం వేసే అవకాశం కూడా ఉంది. అమ్ముడుపోని ఆటగాళ్ల జాబితాలో ఇంగ్లండ్ ఆటగాడు లియామ్ లివింగ్‌స్టోన్ పేరు అందరినీ ఆశ్చర్యానికి గ ు రి చే సి ం ది , ఎందుకంటే అతను చాలా పెద్ద ప్లేయర్. ఆల్ రౌండర్ కూడా. అలాంటి వ్యక్తిని ఏ ఫ్రాంచైజీ తీసుకోలేదు. అయినప్పటికీ, ఏ జట్టు కూడా అతని కోసం బిడ్ వేయలేదు. లివింగ్‌స్టోన్ తన బేస్ ధరను 2 కోట్ల రూపాయలుగా నిర్ణయించుకున్నాడు. మరోవైపు, సర్ఫరాజ్ ఖాన్, పృథ్వీ షా పేర్లు మొదట సెట్‌లో ఉన్నాయి, అయినప్పటికీ వారిని ఎవరూ కొనలేదు. ఇద్దరు భారత బ్యాట్స్‌మెన్‌ల బేస్ ధర 75 లక్షలు. డెవాన్ కాన్వే, ఇంగ్లండ్ దిగ్గజ బ్యాట్స్‌మెన్ జానీ బైర్‌స్టోలను కూడా ఎవరూ కొనలేదు.



### ఐపీఎల్ 2026 వేలం: టాప్ 5 ఖరీదైన ఆటగాళు

ఐపీఎల్ మినీ వేలంలో అత్యంత ఖరీదైన టాప్ 5 ఆటగాళ్ల జాబితా ఇక్కడ ఉంది:

1) కామెరాన్ గ్రీన్ (ఆస్ట్రేలియా) - రూ. 25.20 కోట్లు (కేకేఆర్)

2) మతీషా పతిరనా (శ్రీలంక) - రూ. 18.00 కోట్లు (కేకేఆర్)

3) కార్తీక్ శర్మ (భారతదేశం) - రూ. 14.20 కోట్లు (సీఎస్కే)

4) ప్రశాంత్ వీర్ (భారతదేశం) - రూ. 14.20 కోట్లు (సీఎస్కే)

5) అకిబ్ దార్ (భారతదేశం) - రూ. 8.40 కోట్లు (డీసీ)

ఓవరాల్?గా ఐపీఎల్?లో అత్యధిక ధర పలికిన ప్లేయర్లు

రిషభ్ పంత్ (భారత్)- రూ.27 కోట్లు - లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ (2025)

శ్రేయస్ అయ్యర్ (భారత్)- రూ.26.27 కోట్లు - పంజాబ్ కింగ్స్ (2025)

కామెరూన్ గ్రీన్ (ఆస్ట్రేలియా)- రూ.25.20 కోట్లు - కోల్?కతా నైట్?రైడర్? (2026)

వెంకటేశ్ అయ్యర్ (భారత్)- రూ.23.75 కోట్లు - కోల్?కతా నైట్?రైడర్? (2025)

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609